
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 01, మార్చి 2026 | 16 పేజీలు



2వ పేజీలో..

## చంద్ర గ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయం మూసివేత

యాదగిరిగుట్ట ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త ): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం చంద్ర గ్రహణం సందర్భంగా ఈ నెల 3వ తేది మంగళ వారం మూసివేయనున్నట్లు ఆలయం

# తొలి రోజే ప్రజా పాలనకు.. కొత్త దిశ



2 లో..

పదవి చేపట్టగానే కార్యక్షేత్రంలోకి దూసుకెళ్లిన కలెక్టర్..

అధికార యంత్రాంగంలో అలర్ట్ మోడ్

సంక్షేమ పథకాల అమలుపై కఠిన నిఘా..

పాఠశాలలు, హాస్టళ్ల పై ఆకస్మిక తనిఖీలు

జిల్లాపై తనదైన ముద్ర కోసం దూకుడు..

ప్రజల మధ్యే పరిపాలనకు శ్రీకారం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి తన ప్రత్యేక కార్యశైలితో తొలి రోజే జిల్లా పరిపాలనలో సంచలనం సృష్టించారు. సాధారణంగా కలెక్టర్లు బాధ్యతలు స్వీకరించిన తొలి రోజు అధికారులతో పరిచయ సమావేశాలు, అభినందనలతోనే గడిపే పరిస్థితుల్లో, కలెక్టర్ అనురాగ్ జయంతి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరించి నేరుగా కార్యక్షేత్రంలోకి దిగడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మండలాల పర్యటనకు శ్రీకారం చుట్టిన కలెక్టర్, గ్రామాల్లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల పరిస్థితిని స్వయంగా పరిశీలించడం ప్రారంభించారు.**

శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలంలోని కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను, వసతి గృహాలను సందర్శించి తనదైన శైలిలో పాలనపై దృష్టి సాధించారు .ప్రజలకు అందాల్సి న సంక్షేమ ప్రయోజనాలు నిజంగా అర్హులకు చేరుతున్నాయా, అమలులో ఎలాంటి లోపాలు ఉన్నాయా అనే అంశాలపై క్షేత్రస్థాయిలోనే ఆరా తీస్తున్నారు. ఫైళ్లకే పరిమితం కాకుండా ప్రజల మధ్యకు వెళ్లి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం ద్వారా ప్రజా పాలనపై తన కట్టుబాటును చాటుతున్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, మౌలిక వసతుల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు.

# రంజాన్ కానుకలు.. సిద్ధం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9,750 కుటుంబాలకు తోఫా

ఇఫ్తార్ విందులకు రూ. 39 లక్షలు విడుదల

జిల్లా కేంద్రాలకు చేరిన కానుకలు

కానుకల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్న అధికారులు





2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) ముస్లింలకు రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనది. రంజాన్ మాసంలో కఠోర నియమాలను పాటిస్తారు. ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. ముఖ్యమైన పండుగలలో రంజాన్ పర్వదినం ప్రధానమైనది. ఈ నేపథ్యంలో రంజాన్ సందర్భంగా నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలు అందజేయడం తోపాటు ప్రభుత్వపరంగా ఇఫ్తార్ విందులను కూడా ఏర్పాటు చేయడము ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ కానుకలను ఇచ్చేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది. ఈ మేరకు జిల్లా కేంద్రాలకు రంజాన్ కానుకలు చేరాయి. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులకు రూ. 39 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయనున్నారు. సూర్యాపేట, నల్లగొండ,

కాబోయే వైద్యులు వైద్య సేవలు అందించడంపై

# దృష్టి సారించాలి



2వ పేజీలో..

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఫిబ్రవరి 28 కాబోయే వైద్యులు పట్టణ ప్రాంతంతో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం పై దృష్టి సాధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



2 లో..

# నల్లగొండను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుదాం

స్మార్ట్ సిటీ లక్ష్యంతో నల్లగొండలో అభివృద్ధి పథం వేగవంతం

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ టౌన్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: నల్లగొండ నగరాన్ని స్మార్ట్ సిటీగా రూపుదిద్దేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.నల్గొండ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో శనివారం జరిగిన తొలి కార్పొరేషన్ సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ఆమె మాట్లాడుతూ.. నగర అభివృద్ధిలో

## తొలి రోజే యాదాద్రిలో ప్రజాపాలనకు కొత్త దిశ

**(మొదటి పేజీ తరువాయి..)**

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

కలెక్టర్ ఆకస్మిక పర్యటనలతో జిల్లా అధికార యంత్రాంగంలో అప్రమత్తత నెలకొంది. ప్రతి శాఖ పనితీరును బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన వ్యవహార శైలి ద్వారా స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష ్యంగా కలెక్టర్ అనురాగ్ జయంతి తొలి రోజు నుంచే కార్యాచరణ ప్రారంభించడం జిల్లా ప్రజల్లో ఆశాభావాన్ని పెంచుతోంది. ఫైళ్ల పాలనకు బదులుగా ప్రజల మధ్యే పరిపాలన కొనసాగించాలనే ఆయన దృఢ సంకల్పం యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని ప్రజలు, అధికారులు భావిస్తున్నారు.

### క్షేత్రస్థాయి పర్యటనలతో అధికారుల్లో కదలిక...

బాధ్యతలు స్వీకరించిన వెంటనే జిల్లాలోని పలు మండలాలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, గ్రామాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తున్నారు. పింఛన్లు, రేషన్, విద్యా సదుపాయాలు, వసతి గృహాల నిర్వహణ, అమలు వంటి అంశాలపై క్షేత్రస్థాయిలోనే వివరాలు సేకరిస్తున్నారు. ఫైళ్లలో ఉన్న వివరాలు, వాస్తవ పరిస్థితులు ఒకేలా ఉండాలని, ఎక్కడైనా నిరక్ష్యం లేదా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు.

### పాఠశాలలు, వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. భోజన నాణ్యత, తాగునీరు, పారిశుధ్యం, హాస్టల్ నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి నిరక్ష్యం సహించబోమని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

### అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం...

జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమావేశమై ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన అందించాలనీ, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలనీ స్పష్టం చేశారు. ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.

### జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ..

విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలు, పారిశుధ్యం వంటి కీలక రంగాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావాలని కలెక్టర్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. జిల్లా అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రజల్లో పెరుగుతున్న ఆశాభావం...తొలి రోజే కార్యాచరణ ప్రారంభించి ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ వ్యవహార శైలి జిల్లా ప్రజల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి లక్ష్యంగా ఆయన తీసుకుంటున్న చొరవ జిల్లా పరిపాలనలో గుణాత్మక మార్పులకు దారి తీస్తుందని ప్రజలు, ప్రజాప్రతినిధులు భావిస్తున్నారు.

## కాబోయే వైద్యులు వైద్య సేవలు అందించడంపై దృష్టి సారించాలి

అన్నారు. శనివారం ఆయన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల లో నిర్వహిస్తున్న వైద కళాశాల వార్షికోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ ప్రాంతంలో ప్రజలకు 75 శాతం నాణ్యమైన వైద్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయి ,అయితే ఈ శాతం గ్రామీణ ప్రాంతంలో కేవలం 35!! మాత్రమే . ప్రభుత్వపరంగా ఆరోగ్య సదుపాయాలతో పాటు, ప్రాథమిక వైద్యరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ, ఇంకా 65!! మంది గ్రామీణ ప్రాంతంలో ప్రజలు సరైన వైద్యశాలు పొందలేకపోతున్నారని, అందువల్ల



వైద్యులందరూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సాధించాలని విజ్ఞప్తి చేశారు.

ఎంబీబీఎస్ అంతంలేని చదువని, భవిష్యత్తులో పీజీ, స్పెషలైజేషన్ కి ఇది ఉపయోగపడుతుందని, అంతేకాక ఎంచుకున్న సబ్జెక్టులో నిష్ణాతులు కావాల్సిన అవసరం ఉందని, అందుకు వైద్య విద్యార్థులు భవిష్యత్తులో మంచి సబ్జెక్టులు ఎంచుకొని విజయం సాధించాలని ఆశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన జిమ్ ను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు .

## శ్రీరామనవమికి పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్ సూచనలు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

వచ్చేనెల 27, 28 తేదీలలో జరగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం, మహా పట్టాభిషేక ఉత్సవాలకు సంబంధించి అన్ని శాఖల అధికారులు ముందస్తుగా అప్రమత్తమై, పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని శనివారం సంబంధిత అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. రేపు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలంలో పర్యటించి ఏర్పాట్లపై సమీక్షించనున్న నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపై భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టకు పలు సూచనలు చేశారు.

ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాలు, క్యూలైన్లు మరియు కళ్యాణ వేదిక వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి కుళాయిలు, వాటర్ ప్యాకెట్ల సేకరణ వంటి



పనులను ముందస్తుగానే పూర్తి చేయాలని, ఆలయ ఈవో దామోదర్ రావు పర్యవేక్షణలో విద్యుదీకరణ, ఆలయ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

భక్తుల ఆరోగ్య భద్రత కోసం వైద్య ఆరోగ్య శాఖ క్యూలైన్ల వద్ద వైద్య శిబిరాలను, అవసరమైన మందులు మరియు సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని, ఏరియా ఆసుపత్రిలో అత్యవసర విభాగాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ వారు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలతో సిద్ధంగా ఉండాలని, పోలీస్ మరియు ట్రాఫిక్ విభాగాలు సమన్వయం చేసుకొని వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక సెక్టార్లను ఇప్పుడే ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భక్తుల వసతి కోసం ఆన్‌లైన్ బుకింగ్, టికెట్ విక్రయాల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని, ఉత్సవ విధుల్లో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా భక్తులకు భక్తి పరిపూర్ణమైన అనుభూతిని అందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## రంజాన్ కానుకలు సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

కానుకలు చేరాయి. త్వరలో నియోజకవర్గాల వారీగా పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 9,750 కుటుంబాలను అధికారులు గుర్తించారు. వీరికి రంజాన్ కానుకలు అందజేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో 3,250 మంది లబ్ధిదారులకు నల్గొండ జిల్లాలో 5,250 మంది లబ్ధిదారులకు యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,250 మంది లబ్ధిదారులకు రంజాన్ కానుకలు ఇవ్వనున్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసేందుకు సూర్యాపేట జిల్లాకు 13 లక్షలు, నల్గొండ జిల్లాకు 21 లక్షలు, యాదాద్రి భువనగిరి జిల్లాకు 5 లక్షలు ప్రభుత్వం విడుదల చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేట, తుంగతుర్తి, నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్, నకిరేకల్, మునుగోడు, యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు ఈ కానుకలను త్వరలో పంపించి నిరుపేద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నియోజకవర్గ కేంద్రాల్లో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నారు. రంజాన్ మాసం ముగిసేలోపు ప్రభుత్వ ఇఫ్తార్ విందులు పూర్తి చేయనున్నారు. ఆయా నియోజకవర్గాలకు ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు నిధులు కేటాయించారు. ఈ విందులో పాల్గొనే ఒక్కొక్కరికి రూ.200 చొప్పున ఖర్చు చేయనున్నారు. రంజాన్ మాసం కొనసాగుతుంది. ఇప్పటికే ప్రతి చోట ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నారు.

## చంద్ర గ్రహణం సందర్బంగా యాదగిరిగుట్ట ఆలయం మూసివేత

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రధానార్చకులు కాందూరి వెంకటాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఈ నెల 3వ తేది మంగళ వారం ఉదయం ఆలయం ను యధావిధిగా తెరిచి నిత్య కైంకర్యాలు ముగించుకొని ఉదయం 9 గంటలకు స్వామివారి గర్భాలయాన్ని మూసివేసి తిరిగి 4వ తేదీ ఉదయం యధావిధిగా ఆలయాన్ని సంప్రోక్షణ చేసి సుప్రభాత సేవతో ఆలయాన్ని చేస్తామని ఆయన తెలిపారు. అలాగే భక్తులంతా కూడా ఉదయం 11 గంటలకు భోజన కార్యక్రమాలను ముగించుకొని స్వామివారి ధ్యానము జపము హోమాది కార్యక్రమాలు గ్రహణ సమయంలో ఆచరిస్తే అనేకమైన శుభ ఫలితాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## నల్లగొండ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుదాం

**(మొదటి పేజీ తరువాయి..)**




పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్లు, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సమస్యలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి 24 గంటల కృష్ణా జలాలు అందించే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా ఐదు సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామని, ఒకటి ఇప్పటికే పూర్తయిందని చెప్పారు. మిగతా పనులు త్వరలో పూర్తి చేసి ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రకాశం బజార్ ప్రాంతంలో సమస్యలు దృష్టిలో ఉంచుకుని వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ దుకాణాల ఏర్పాటు చేశామని, అక్కడ కనీస సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్పొరేటర్లు ప్రస్తావించిన పారిశుధ్య లోపాలు, దోమల ఉధృతి, వీధిలైట్ల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని మేయర్ తెలిపారు. పదో డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

# నకిలీ ఫోన్ పే యాప్‌తో మోసాలు చేస్తున్న ముఠా అరెస్ట్

## కారు , లక్ష ఇరవై ఆరువేల నగదు, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసిన పోలీసులు..






**హుజూర్ నగర్ క్రైమ్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** నకిలీ ఫోన్ పే యాప్ తో దుకాణాదారులను మోసం చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్దనుంచి కారు , లక్ష ఇరవై ఆరువేల నగదు, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు సిఐ జి.చరమందరాజు తెలిపారు . హుజూర్ నగర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ కేసు వివరాలను వెల్లడించారు. గరిడేపల్లి మండల కేంద్రంలో ని శ్రీ సాయి బాలాజీ కిరాణం లో ఈ నెల 15 న ఇద్దరు వ్యక్తులు కారులో వచ్చి రూ25 వేలు విలువైన కిరాణాసామానులు కొనుగోలు చేశారు.డబ్బులు చెల్లించటానికి బదులు ఫోన్ పే యాప్ డబ్బులు చెల్లించినట్లు తమ ఫోన్ లోని స్క్రీన్ లో మెసేజ్ చూపించి అక్కడనుంచి వెళ్ళిపోయారు. కిరాణ షాపు యజమాని శ్రీరామ్ సీతారాములు కొంత సేపటి తరువాత ఫోన్ లో బ్యాలెన్స్ చెక్ చేసుకోగా డబ్బులు జమ అవ్వలేదు.దీంతో తాను మోసపోయానని గ్రహించిన షాపు యజమాని పోలీసుల కు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు .ఈ క్రమంలో శనివారం గరిడేపల్లి లో ని పొనుగోడు క్రాస్ రోడ్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానంగా వస్తున్న కారు కనిపించింది . పోలీసులు వారి వివరాలు అడగగా పొంతనలేని సమాదానాలు చెప్పారు. దీంతో వారిని పోలీసు స్టేషన్ కు తీసుకు వెళ్ళి విచారించగా ఏపీ లోని ఎన్టీఆర్ కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం తొర్రకుంటపాలెం కాలనీకి చెందిన ముత్యాల గోపీ కల్యాణ్, సిద్దాపురం కార్తీక్ లు ఇద్దరు కలిసి జల్సాలకు అలవాటు పడి తమ అవసరాలకు సులభంగా డబ్బులు సంపాదించి ఖర్చు పెట్టుకోవచ్చుని నిర్ణయించుకుని సెల్ఫ్ డ్రైవింగ్ కారు అద్దెకు తీసుకుని గరిడేపల్లి తోపాటు, మేళ్లచెర్వు, మట్టంపల్లి, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ, త్రిపురారం లలో పలు దూకాణ దారులను నకిలీ ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించి నట్లు చూపించి మోసం చేసినట్లు నేరం అంగీకరించారని సిఐ తెలిపారు. దుకాణాదారులను మోసం తీసుకున్న సరుకులు ఎక్కడో ఒక దగ్గర తక్కువ దరకు సరుకులు విక్రయించి డబ్బులు తీసుకుని జల్సాలు చేసే వారని వివరించారు. వారి వద్దనుంచి కారు , లక్ష ఇరవై ఆరువేల నగదు, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సి ఐ తెలిపారు .సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు అద్దెకిచ్చేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, అదిక పర్సంటేజ్ ఆశ చూపి నకిలీ ఫోన్ ఫే , గూగుల్ ఫే యాప్ ల ద్వారా మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున వ్యాపారులు, దుకాణాదారులు వారి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో గరిడేపల్లి ఎస్ ఐ నరేష్ ,హుజూర్ నగర్ ఎస్ ఐ మోహన్ బాబు , ఐ డి పార్టీ కానిస్టేబుళ్లు దుర్గం నాగరాజు , గోలి శంభయ్య, వెంకటేశ్వర్లు ,సైదులు పాల్గొన్నారు .

## నేరాలు-దారుణాలు

# తిరుమలగిరి మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం, వ్యక్తి మృతి.

**తిరుమలగిరి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.** తిరుమలగిరి మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో బైకు మంటలు చెలరేగడంతో వ్యక్తికి మంటలు అంటుకొని గాయాలయ్యాయి ఈ క్రమంలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాద్ జిల్లా నరసింహుల పేట మండలం చారి తండ పడమటి గూడెం గ్రామపంచాయతీకి చెందిన జాటోత్ ప్రవీణ్ (బైకిస్ట్) స్పాట్లోనే మృతి చెందారు ఈయన హైదరాబాదులో కారు డ్రైవర్గా పనిచేస్తున్నాడు ఇతనికి కొడుకు పుట్టాడని తెలవడంతో కొడుకును చూడడానికి సంతోషంతో తన సొంత గ్రామానికి వస్తున్న క్రమంలో తిరుమలగిరి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఈ సంఘటన చోటుచేసుకుంది జరిగిన సంఘటనలో బైక్ కు మంటలు చెలరేగి స్పాట్లోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి పంపించామని ఎస్సై వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

# వాటర్ ప్లాంట్ తొలగింపుపై కమీషనర్ కు వినతి

**చిట్యాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డులో కమ్యూనిటీ హాల్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తున్న వాటర్ ప్లాంట్‌ను కొంతమంది వ్యక్తులు శుక్రవారం రాత్రి తొలగించడం వివాదాస్పదమైంది. ఈ వాటర్ ప్లాంట్‌ను చిట్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి తన తండ్రి కూరెళ్ల గోపాల్ జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులతో కలిసి ఏర్పాటు చేశారు. ప్లాంట్ ద్వారా వార్డు ప్రజలకు కేవలం మూడు రూపాయలకే 20 లీటర్ల శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తూ వచ్చారు. తక్కువ ధరలో నాణ్యమైన నీరు అందు బాటులో ఉండటంతో ఏడో వార్డు ప్రజలు దీన్ని విస్తృతంగా వినియోగిస్తు న్నారు. అయితే ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా రాత్రి వేళ ప్లాంట్‌ను తొలగించడం సరికాదని కూరెళ్ల లింగస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులే పరికరాలను తీసుకువెళ్లినట్లు ఆయన ఆరో పించారు. ఈ ఘటనపై నిరసనగా శనివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ప్లాంట్‌ను యథావిధిగా తిరిగి అదే ప్రదేశంలో పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ శ్రీనుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెండే సైదులు, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, అజీమ్, బొలుగురి సైదులు, పాల కృష్ణ, ఆగు అశోక్, జిట్టా శేఖర్, ఆవుల ఆనంద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**శాలిగౌరారం. ప్రభాతవార్త. ఫిబ్రవరి. 28**

శాలిగౌరారం మండలం జడ్.పి.హెచ్.ఎస్ మాధవరం (కలాన్)ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లెగిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పరిపాలన హోదాలను స్వీకరించి ఒకరోజు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదులు తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు విద్య బోధన చేయడంలో ఎంతో కష్టమని ఈరోజు తెలుసుకున్నామని గురువుల మాటలు వింటే లక్ష్యాన్ని అందుకోవచ్చు అని పలువురు విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు విద్యాశాఖ మంత్రిగా కట్ట అభినవ్ జిల్లా కలెక్టర్ గా అక్షయ్ ఆర్డీవో గా ఉడుగు అక్షయ్ ప్రధానోపాధ్యాయులుగా పిట్టల శిరీష వివిధ పాత్రల్లో విధులు నిర్వహించారు కార్యక్రమం ముగింపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి మెమెంటోళ్లు అందజేశారు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు బాధ్యతాభావం పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబ్ రెడ్డి .లోకనాథం. సిరికొండ గంగాధర్ .నల్ల చక్రపాణి. ఉమాదేవి. అండాలు. నిర్మల. సుజాత. మైబు. మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# ఘనంగా నేషనల్ సైన్స్ డే

**డిండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త,**



డిండి మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నేషనల్ సైన్స్ డేఖి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహిం చారు. సర్ సి.వి. రామన్ పరిశోధన ఫలితం రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న రోజును పురస్కరిం చుకొని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేలా పలు రకాల ప్రయోగాలపై అవగాహన కల్పించారు. నిత్య జీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను, శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాల్సిన అవసరాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ హెడ్మాస్టర్ నాగేశ్వరరావు భూక్య, లింగయ్య, లక్ష్మీ, వేణు, సర్దార్ సింగ్ రాథోడ్, శ్రీనివాస్, శ్రీనయ్య, శోభన్ బాబు, వాసవి, పుష్పలత, శ్రీనివాసులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవస్థానం చైర్మన్‌పై భూ ఆక్రమణ ఆరోపణలు

## ఆర్‌డీఓకు కుమ్మర రాష్ట్ర, జిల్లా నాయకుల ఫిర్యాదు



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 28** నార్కట్పల్లిలోని అయ్యప్ప దేవస్థానం చైర్మన్ బెల్లీ వెంకటేశ్వర్లు కుమ్మర్ల భవనం భూమిని ఆక్రమిస్తున్నారనే ఆరోపణలపై కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత ఆధారాలతో శనివారం ఆర్‌డీఓని కలిసి లేఖ అందజేశారు. భూమి ఆక్రమణను వెంటనే నిలిపివేసి, పూర్తి స్థాయి విచారణ జరిపి న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమానికి దిగుతామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో రాధారపు బిక్షపతి, నిమ్మనగోటి వెంకన్న, మిడిదొడ్డి రాజు, రాధారపు దేవయ్య,బొడ్డుపల్లి శంకర్,బొడ్డుపల్లి వెంకటేష్, రాధారపు యాదగిరి, మిడిదొడ్డి లింగస్వామి, కొడిమాల చిరంజీవి, చేతరాజు సత్తయ్య, సిలివేరు పరమేష్,పోతుగంటి యాదయ్య,కొడిమాల దుర్గయ్య , పలువురు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR**
**O.S.No. 78 of 2026**

**Between:**
Kokkiligadda Prabhakara Srinivas & Others ...**Plaintiffs**
**AND**
The Tahasildar, Hayathnagar Mandal & Others ...**Defendants**
**To:**
All Concerned ...**Defendant No.4**

**NOTICE**

Please take notice that the Plaintiffs herein have filed the above suit against the Defendants for declaration of title and to declare the plaintiffs are the legal heirs of **Late Mrs. Kokkiligadda Hima Bindu**, who was the absolute owner and possessor of the below mentioned property. The above case is posted to 31-03-2026 for any objection.

Therefore the general public are hereby informed that if anybody having objections, you may appear before the Hon'ble II Addl. Senior Civil Judge Ranga Reddy District, at L.B.Nagar on **31-03-2026 at 10:30 A.M.** either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte

**SCHEDULE "H" PROPERTY**

All that piece and parcel of Agricultural land in Sy. No. 31అ3/2 to an extent of Ac. 0-2600, in sy. No. 31అ2 to an extent of Ac. 1.0100 guntas and in sy. No. 31అ1/2 to an extent of Ac. 1.1300 guntas totaling to Ac. 3-000 guntas situated at Choudampally Village, Narketpally Mandal, Nalgonda and bounded by:- NORTH:: Land of Damera Bakkaiah & others, SOUTH:: 18 Donka, EAST:: Land of Ch. China Lingaiah & others, WEST:: 33' Donka.

**// BY ORDER OF THE HON'B LE COURT //**
**M/s. BOINI ANAND**
**E. RAVINDER REDDY**
**G. SHUBHANGINI**
**Advocates**
R/o. Flat No. 404, Balaji Residency, Gokul Nagar,Tarnaka, Hyderabad-500017. Cell.9573263152

**హెచ్చరిక ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **వేద రైస్ ఇండస్ట్రీస్ యల్ యల్ పి, అప్పన్నపేట గ్రామం గరిడేపల్లి మండలం సూర్యాపేట జిల్లా** తరపున **శ్రీ పొలిశెట్టి అంజయ్య** గారు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని దాని యజమాని యడవెల్లి వెంకట రెడ్డి తండ్రి చెల్మారెడ్డి నివాసం అప్పన్నపేట గ్రామం గరిడేపల్లి మండలం సూర్యాపేట జిల్లా గారి నుండి ఖరీదు చెయుటకు నిర్ణయించుకొని వారికి పెద్ద మొత్తంలో డబ్బులు భయానాగా చెల్లించి వారి నుండి విక్రయ అగ్రిమెంట్ పొంది ఉన్నారు.అప్పన్నపేట రెవెన్యూ శివారు **సర్వే నెంబర్ 483 లో ఎ. 23425 గుంటలు** తనకు తన తండ్రి గారి నుండి కుటుంబ సభ్యుల మధ్య జరిగిన భాగ పంపిణి ద్వారా సంక్రమించిన దని, అప్పటి నుండి తాను స్వాధీన అనుభవంలో ఉన్నానని తనకు గరిడేపల్లి తహశీల్దార్ గారు **పాస్ బుక్ నం. 29060040897, ఖాత నం. 1291 జారీ చేసినారని, అందులో ఎ.100** భూమిని యడవెల్లి వెంకటరెడ్డి తండ్రి వెంకట నర్సి రెడ్డి గారికి అమ్మినానని మిగిలిన భూమి పై తాను స్వాధీన అనుభవంలో ఉంది తనకు సర్వ హక్కులు ఉన్నాయని తేలియ చేసినాడు .కావున ఇట్టి లావాదేవీపై ఎవరికైనా ఏదైనా అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలలో ఈ క్రింది అడ్రస్ దారుని మీ వద్ద నున్న డాక్యు మెంట్ల తో స్వయంగా సంప్రదించి అభ్యంతరము లను తెలియజేయవలెను గడువు లోపల ఎలాంటి అభ్యంతరలు రాని ఎడల నా క్లయింటు మిగతా క్రయధనము చెల్లించి వారి నుండి సరియగు దస్తావేజు పొందును గడువు తదుపరి వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

జి.పెంటా రెడ్డి
అడ్వకేట్, విద్యానగర్,
మిర్యాలగూడ
సెల్ నెంబర్ : 9866566516

## బకాయిల సాధన దీక్షను విజయవంతం చేయాలి...



... కోదాడ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల కోసం మార్చి 2 నుండి 5 వరకు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి చేపట్టే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పొనుగోటి కోటయ్య కోరారు. శనివారం పట్టణం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ బాలేమియా,షేక్ హుస్సేన్, మణిరం, ఆర్ వెంకటేశ్వర్లు, సిరంగి నరసింహారావు, జయమ్మ, వరప్రసాదరావు, వేములకోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే



చిలుకూరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

:మండలంలోని బేతవోలు గ్రామంలో సీఐటీయూ అనుబంధ సంస్థ అయిన ఉపోదయ టైలరింగ్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం నూతనంగా టైలర్స్ యూనియన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షునిగా షేక్ సైదులు, ఉపాధ్యక్షులుగా అమరబోయిన అన్నపూర్ణ కృష్ణ, కార్యదర్శిగా అంబటి రేణుక, కోశాధికారిగా వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సైదులు మాట్లాడుతూ మోడలింగ్ మారటం వల్ల టైలరింగ్ వ్యవస్థ దెబ్బతింటుందని దీనికి దీటుగా మన టైలర్ లు కూడా టీచింగ్ చేయాలన్నారు. టైలర్స్ అందరూ కలిసి ఆత్మ అభిమానంతో ముందుకు సాగాలన్నారు.

## కె ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

కోదాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :



స్థానిక కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందాలని, పరిశోధనల వైపు దృష్టి సారించాలన్నారు భారత దేశం శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులందరూ కూడా నిరంతరం కృషి చేసి శాస్త్రీయ దృక్పథాన్ని అవలంబించాలన్నారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సైదులు సుమలత, ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

## వేతనాలు విడుదల

నడిగూడెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

జిల్లాలోని 40 ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్స్ట్రక్టర్స్, ఆయాలకు ప్రభుత్వము వేతనాలు మంజూరు చేసింది. ఒక్కొక్క పాఠశాలలో విద్యాబోధన చేసేందుకు ఒక ఇన్స్ట్రక్టర్ పిల్లలను చూసుకునేందుకు ఒక ఆయా ను నియమించారు. ఇన్స్ట్రక్టర్ కు నెలకు రూ. 8,000, ఆయాకు నెలకు 6000 రూపాయలు వేతనాలు చెల్లించే విధంగా నిర్ణయించారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలను గత విద్యా సంవత్సరం నుండి నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం నవంబర్ నుండి వేతనాలు చెల్లించాల్సి ఉంది. పెండింగ్లో ఉండడంతో ప్రభుత్వము విడుదల చేసింది. ఆరు నెలలకు సంబంధించి రూ.25,20,200 నిధులు విడుదల చేసింది. విద్యాశాఖ జిల్లా అధికారి ద్వారా వారికి వేతనాలను అందించనున్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పిల్లలను ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించి మెరుగైన విద్యాబోధన అందిస్తున్నారు.

## అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు



చిలుకూరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :

ప్రభుత్వ ఉద్యోగి అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు, శనివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన కందాల గిరిబాబు కోమలి పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం లో మాట్లాడారు, జూనియర్ అసిస్టెంట్ గా ప్రారంభమైన గిరిబాబు ప్రస్థానం నేడు ఎంపీడీవో గా ఉద్యోగ విరమణ పొందారు. విధి నిర్వహణలో నిబంధన కలిగిన వ్యక్తి గిరిబాబు అని పలువురు కొనియాడారు. చిలుకూరు మండలంలో అధికారులతో ప్రజాప్రతినిధులతో సమన్వయ కలిసి ఆయన చేసిన అభివృద్ధికి పలువురు అభినందనలు తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమన్నారు ఈ సందర్భంగా గిరిబాబు కోమలి దంపతులను సెక్రటరీలు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువ కుమార్ ప్రజా ప్రతినిధులు బొలిశెట్టి నాగేంద్రబాబు, బండ్ల కోటయ్య, జనసేన కృష్ణ, సర్పంచ్ కుక్కు పుల్లమ్మ నాగయ్య, గీత వెంకటేశ్వర్లు, పిన్ రాతి హనుమంతరావు, సెక్రెటరీ, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీవో గా ముక్క పాటి నరసింహారావు

చిలుకూరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :

చిలుకూరు మండల ప్రజా పరిషత్ అధికారిగా ఎంపీగా విధులు నిర్వహిస్తున్న ముక్క పార్టీ నరసింహారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీవో గా విధులు నిర్వహించిన గిరిబాబు ఉద్యోగ పదవీ విరమణ పొందడంతో ముక్కపాటిని ఇన్చార్జ్ ఎంపీడీవో గా నియమించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులతో మమేకమై సమన్వయంతో చిలుకూరు మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది అభినందనలు తెలిపారు.






## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నడిగూడెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

మండలంలోని చెన్న కేశవాపురం గ్రామంలో శనివారము 8 వ వార్డు లో సిసి రోడ్డు నిర్మాణ పనులు సర్పంచ్ గోసుల రాజేష్ ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పదిలక్షలు విడుదల కావడంతో ఏ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. రోడ్డు నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయి. పంచాయతీరాజ్ ఏఈ పర్యవేక్షణలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కటికల పుల్లయ్య , పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు గుజ్జర్లపూడి అర్జున్ రావు, మేకల గోవర్ధన్ ,సంకోజు జానయ్య సంకోజు నిర్మల, చల్లా సత్యనారాయణ ,మేకల కృష్ణమూర్తి ,కొత్త ఉపేందర్, శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభం

నడిగూడెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :



మండలంలోని కరివిరాల గ్రామంలో యాదవ కులస్తులు నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో శనివారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుల దేవత గంగమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కేంద్రాలు ఏర్పడడం ద్వారా ప్రశాంత వాతావరణం మరింత బలపడుతుందని తెలిపారు.అలాగే గ్రామాభివృద్ధి కోసం నిరంతరం తనవంతు సహకారం అందిస్తానని, ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఉపేందర్ యాదవ్, సర్పంచ్ పార్వతమ్మ, ఉపసర్పంచ్ కృష్ణా రెడ్డి, సురేందర్, ప్రసాద్ యాదవ్, నరేశ్, వెంకటేశ్, లింగయ్య, పుల్లయ్య, ఉపేందర్, కమల్, యాదవులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే

నడిగూడెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



:హెలియాస్ హౌ జన్మదినం పురస్కరించుకొని నడిగూడెం మండల కేంద్రంలో ఘనంగా టైలర్స్ డే ను నిర్వహించారు. టైలర్స్ డే సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మహిళా టైలర్స్ ను ఘనంగా సన్మానించారు. సీనియర్ టైలర్ కాసారపు వెంకన్న మాట్లాడుతూ 1916లోకుట్టు మిషన్ ను హోలియస్ హౌ కనుగొన్నారని అన్నారు. ఈ మిషన్ దుస్తుల పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది అన్నారు. రాను రాను టైలర్స్ కు గడ్డు కాలం ఏర్పడింది అన్నారు.ఆధునిక యుగంలో రెడీమేడ్ వస్తువుల వాడకం ఎక్కువ కావడం తో టైలర్స్ వృత్తిని నమ్ముకొని నేడు దుర్భర పరిస్థితిని ఎదుర్కో వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. టైలర్స్ కు సబ్సిడీపై లోన్లు ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ మహిమూద్, షేక్ జలీల్, ఇస్మాయిల్,బీరవెల్లి వెంకటరెడ్డి,కళ్యాణ్,లేడీ టైలర్స్ మల్లికా, అరుణ,హేమలత, సుజాత,దుర్గ ,కవిత, హరిత ,షాహిన్ నాజియా తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ వైఖరులే ఆధునిక సమాజానికి ఆయువు పట్టు

**గుర్రంపోడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

శాస్త్రీయ వైఖరులే ఆధునిక సమాజానికి పునాది అవుతుందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం గుర్రంపోడు కేజీబీవీ లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ సెమినార్ లో మాట్లాడారు. రేపటి తరానికి ప్రతినిధులైన విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని కోరారు. పుస్తక పరిజ్ఞానంతో కాకుండా సమాజంలో కనిపించే ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అన్ని అంశాలపై చక్కటి అవగాహన ఉన్నప్పుడు భవిష్యత్ లో మంచి పౌరులుగా ఎదగగలుగుతారని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రతి ఏటా నిర్వహించే




చెకుముకి పరీక్షల్లో జిల్లా నుంచి పాతిక వేల మంది కంటే అధికంగా పాల్గొంటున్నారని చెప్పారు. జిల్లా కార్యదర్శి చేపూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ మన సంప్రదాయాల్లో ప్రతి దాంట్లో సైన్స్ కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకుడు మధు, పాఠశాల ప్రత్యేక అధికారి విజయశ్రీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జనవిజ్ఞాన వేదిక ప్రచురణలు, క్యాలండర్ ఆవిష్కరించారు.

## విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు అభినందనీయం

**హాలియా,ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:**

పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ మాలే అరుణా సత్యనారాయణ రెడ్డి తిథి భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని హెచ్ఎం శైలజ అన్నారు. శనివారం అనుముల మండలం పులిమామిడి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వివిధ హోదాలో చక్కగా పాత్రలు పోషించడం సంతోషదాయకమన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పాఠశాల విద్యార్థులకు ఈరోజు చికెన్ తో భోజనం ఏర్పాటు చేశామని నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వ సూచన మేరకు దాతలు ముందుకు రావాలన్నారు. పాఠశాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు



కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హెచ్ఎం గా సునంద, కలెక్టర్గా అనుశ్రీ, ఎమ్మెల్యేగా చంటి విద్యార్థులు పోషించగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ చారి, రవీంద్రాచారి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సంధ్య, ఉమారెడ్డి, వినోద తదితరులు పాల్గొన్నారు.

## టైలరింగ్ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:**

టైలరింగ్ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, టైలర్ షాపులకు ఉచిత కరెంటు అమలు చేయాలని హాలియా టైలరింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముసిని యాదగిరి అన్నారు. శనివారం హాలియాలో టైలర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హావెల్స్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మండల స్థాయిలో కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్లు నిర్వహించాలని, వయోవృద్ధులకు పెన్షన్ అమలు చేయాలని, ఆరోగ్య భీమా కార్డులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకు ముందు హాలియా ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆదిమూల ఆంజనేయులు, గడ్డం రమణయ్య, కృష్ణ, ఐటిపాముల హరిబాబు, శంకర్, చైతన్య నాయక్, శ్రీము, వెంకటేశ్వర్లు, లింగయ్య, సూర్యనారాయణ, సతీష్, రావిరాల లక్ష్మీ మనారాయణ, జగన్నాథం, శేఖర్, వెంకన్న, స్రవంతి, నాగమ్మ, మంగమ్మ, మరియు టైలర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామఅభివృద్ధిలో తోడ్పడుతా ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**నిడమనూరు, ప్రభాత వార్త ఫిబ్రవరి 28**

: గ్రామాల అభివృద్ధిలో తన వంతుగా తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారంనిడమనూరు మండలం, ఊట్కూరు గ్రామంలో. స్త్రీ, శిశు సంక్షేమ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపనకు చేసి మాట్లాడారు. ఊట్కూరు గ్రామంలో లీబివిలినిబిళీ నిధులతో 20 లక్షల రూపాయల వ్యయంతో స్త్రీ,శిశు సంక్షేమ భవన నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో తన వంతు కృషి ఉంటుందని, గ్రామాభివృద్ధిలో తోడ్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ కురుమేటి వసుమతి నర్సింహా, ఉప సర్పంచ్ బుచ్చాల నాగార్జున, మాజీ పాక్స్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ బత్తిని రాధా నరేందర్, రైతు బందు సమితి అధ్యక్షులు మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వార్డ్ మెంబర్స్



నర్సింగు కృష్ణయ్య, నర్సింగ్ మమత మహేష్, బాసిపాక రూపవిజయ్, గ్రామ సీనియర్ నాయకులు నర్సింగ్ నర్సింహా, నర్సింగ్ రవి, నర్సింగ్ నరేష్, పాములూరి నర్సింహాచారి, బోల్లేపల్లి రామయ్య, బత్తిని లింగయ్య, బత్తిని నర్సింహా, బొడ్డు కృష్ణయ్య, నర్సింగ్ నారాయణ, ఎలిజాల నాగయ్య, ఎలిజాల వెంకటయ్య, బసిపాక నవీన్, నర్సింగ్ బక్కయ్య, వివోలు ఉప్పరిమొగలయ్య ,పాతనబోయిన వెంకటేశ్వర్లు... నర్సింగ్ జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధ దమ్మయాత్రతో తెలంగాణలో ప్రత్యేకమైన శాంతి క్రాంతి రానున్నది

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త ఫిబ్రవరి, 28:**

ప్రపంచ శాంతిని ఆకాంక్షి స్తూ సుమారు 403 కిలోమీటర్ల మేర కర్ణాటక గుల్బర్గా సిద్ధార్థ బుద్ధ విహార నుండి నాగార్జునసాగర్ బుద్ధవనానికి మార్చి ఒకటవ తేదీ సాయంత్రం చేరుకోనుంది. ఈ యాత్ర ద్వారా తెలంగాణకు బుద్ధుని శాంతి సందేశ క్రాంతి రానున్నదని గగన్ మాలిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గగన్ మాలిక్ అన్నారు. దమ్మయాత్ర మార్చి 1వ తేదీన ఆదివారం బుద్ధవనం చేరుకుంటున్న సందర్భంగా బుద్దవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, మహారాష్ట్రకు చెందిన అక్షయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిద్ధార్థ హిట్టెంబరి లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎంతో శ్రమకోర్చి మోనమే వారి సందేశముగా వస్తున్న ధమ్మా యాత్ర యొక్క నిశ్శబ్దము ఒక శాంతి తుఫానును సృష్టించబోతుందని ఆ మార్గం అందరికీ అనుసరణీయమనిఉంటుందని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి వివేక్ వెంకటస్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కానున్న ట్లుగా తెలిపారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ధర్మ ప్రచార సంస్థలు ఈ యాత్ర పొడుగునా కులమతాలకు అతీతంగా దమ్మయాత్రకు ఘన స్వాగతం పలికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి థాయిలాండ్ సన్ సక్ కోవిడో ఆధ్వర్యంలో బౌద్ధ భిక్షువులు థాయిలాండ్ నుండి భారతదేశం నుండి సుమారు 80 మంది బిక్షువులు పాల్గొంటున్నారని, అక్షయ ఫౌండేషన్ అధ్యక్షులు సిద్ధార్థ, మంత్రి వివేక్ వెంకటస్వామి, కర్ణాటక గుల్బర్గా సిద్ధార్థ బుద్ధ విహార సంస్థలు, గగన్ మాలిక్ ఫౌండేషన్ సంస్థ ఈ దమ్మయాత్రకు నాయకత్వం వహిస్తున్నారన్నారు. లతరాజా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కేకే రాజా ఈ కార్యక్రమానికి కావలసిన చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బుద్ధవనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్






## సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులు

**త్రిపురారం,ఫిబ్రవరి 28. ప్రభాతవార్త:.**



మంచి సమాజం రూపొందించుకోవడంలో సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న లక్ష్మీ మ నరసయ్య పదవి విరమణ కార్యక్రమం శనివారం స్థానికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో విద్యాబోధన తోపాటు, క్రమశిక్షణ, నైతిక విలువలు తదితర అంశాలను బోధించడంతోపాటు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో సమాజంలో వారు మంచి స్థాయిలో గుర్తింపు తెచ్చుకునేలా చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అద్వితీయమన్నారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని, ఉద్యోగ విరమణ అనంతరం సమాజ అభివృద్ధికి దోహదపడేలా పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనె సత్యనారాయణ, ఉపాధ్యాయులు చల్లా రవికుమార్, వెంకట్, పులిజాల విష్ణు కుమార్, సైదానాయక్, వీరారెడ్డి, శ్రీనివాస్, గీతారమణి పద్మ, జానకమ్మ, సరోజ తదితరులున్నారు.

## సమాజ అభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకం

**త్రిపురారం, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త:.**



మానవాళి మనుగడతో పాటు సమాజ అభివృద్ధిలో సైన్స్ దే కీలకపాత్ర అని ఆల్ఫా ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఏం ఏ సలీం అన్నారు. ప్రసిద్ధ సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ సివి రామన్ తన ప్రసిద్ధ రామన్ ఎఫెక్ట్ 1928లో కనుగొన్నందుకు గుర్తింపుగా సైన్స్ డే ను జరుపుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక జీవితంలో సైన్స్ ఆవశ్యకతను,కొత్త ఆవిష్కరణల ను ప్రోత్సహించడమే సైన్స్ దినోత్సవ ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నూతన ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రిజ్వానా, సచిన్, ఖయ్యూం, హబీబ్ తదితరులున్నారు. అదేవిధంగా స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ కు సంబంధించి రూపొందించిన ప్రాజెక్టులు, ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, పరమేశ్వర చారి, సైదయ్య, అనిల్ రెడ్డి, ప్రసన్న, వెంకట్ తదితరులున్నారు.

## జీబీవీ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**హాలియా, ప్రభాత వార్తా, ఫిబ్రవరి 28:**



హాలియాలోని కేజీబీవీ పాఠశాల బిసి ఎస్సి విద్యార్థుల హాస్టల్స్ లను జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు. కేజీబీవీ మరియు హాస్టల్లో వసతులకు సంబంధించిన రిపేర్లు వివరములను సేకరించి ప్రస్తుతము ఉన్న వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంట మండల రెవెన్యూ అధికారి రఘు, మండల విద్యాధికారి శ్రీనివాస్, కేజీబీవీ ఎస్ఓ హైమావతి, హాస్టల్ వార్డెన్స్ ఉన్నారు.

# సన్‌షైన్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం,సైన్స్‌డే

**చండూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల సన్ షైన్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా ఒక్కరోజు బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతిరోజు పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల బాధ్యత ఏ విధంగా ఉంటుందని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురువు యొక్క కష్టం అనేది తెలుసుకోవడం జరిగిందని గురువులను మరొకసారి మనస్ఫూర్తిగా కొనియాడారు.మాక్ అసెంబ్లీలో భాగంగా రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ,ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్,కెటీఆర్,హరీష్ రావు వంటి నాయకుల వేషధారణలో వేడుకను రక్తి కట్టించారు.అదేవిధంగా పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల నిర్వహణలో ఉన్నటువంటి బరువు బాధ్యతలను విద్యార్థినీ విద్యార్థులు తెలుసుకోవడం ద్వారా పాఠశాలలో ప్రవర్తించే తీరులో మార్పు రావాలని కోరుకున్నారు.అదేవిధంగా సమాజంలో జరుగుతున్న రాజకీయ అవగాహనను కలిగి ఉండడం ద్వారా విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధులు కాగలరని అభిలషించారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని యొక్క ప్రాముఖ్యతను,సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్‌ను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ,ప్రిన్సిపాల్ రవికాంత్,వినయ్,లతీఫ్ పాషా,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ వెంకటేశ్వరస్వామి అనుగ్రహం పొందాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.శనివారం బుడ్డోని తండాలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని,దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిన్న అడిసర్లపల్లి సర్పంచ్ పంది సర్పంచ్ వెంకటయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,కొండమల్లేపల్లి మండలపార్టీ అధ్యక్షుడు వేమన్‌రెడ్డి,ఉప సర్పంచ్ గడ్డం జ్యోతి,సెక్రటరీ సరస్వతి,కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి,దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ,మాజీ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు,సేవియా నాయక్,రవి నాయక్,గ్రామ పెద్దలు,భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడే భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు....

**చింతపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తీదేడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు పదిరోజులపాటు కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్టు తీదేడు మాజీ సర్పంచ్,కాంగ్రెస్‌పార్టీ సినీయర్ నాయకులు కాయితీ జితేందర్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వికులు నెలకొల్పబడిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయం జిల్లాలో ఎంతో ప్రావీణ్యం పొందిందన్నారు.ప్రతి సంవత్సరం జరుపుకునే విధంగా ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సన్నద్ధం చేసినట్టుతెలిపారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలు మార్చి 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.మార్చి 1న స్వామి వారు గుట్ట ఎక్కుట,3న చంద్రగ్రహణం సందర్భంగా ఎలాంటి కార్యక్రమాలు జరుగవని తెలిపారు.4నుండి 9వ తేదీవరకు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు,5న స్వామివారి కళ్యాణం,9న వనమాసం (చెట్ల కిందకి వెల్లుట)10న స్వామి వారి రథోత్సవం కార్యక్రమం,10నుండి స్వామివారి ఊరేగింపు (హోళి) కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. శ్రీశ్రీశ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ప్రతి ఒక్కరు హాజరై తీర్ధ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## దామెరలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నాంపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**



నాంపల్లి మండలం దామెర ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థులు జిల్లా అధికారుల,ఉపాధ్యాయుల వేషధారణతతో అలరించారు.జిల్లా అధికారులుగా ఉపాధ్యాయుల,విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం,ఉపాధ్యాయులు యాదయ్య,వెంకటరమణ, ఇమామ్,శ్రీహరి,మహేష్,ఉజ్వల,శ్రవణ్,శిరీష,రవి,సాజిదాబేగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాగరాణి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్‌డే


**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి కేంద్రంలో శనివారం టైలర్స్‌డేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాట్లాడంతూరావలుమరం మాట్లాడుతూ సాధారణ సూది,దారంతో మ్యాజిక్ చేస్తూ, మన ఫ్యాషన్ కలలను నిజం చేసే ప్రతి ఒక్క టైలర్‌కు టైలర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. “కుట్టు మిషన్ కనిపెట్టిన ఎలియాస్ హోవే జన్మదినం సందర్భంగా, వస్త్ర ప్రపంచంలో విప్లవం తెచ్చిన టైలర్స్ గౌరవించుకుందామని అన్నారు.శరీరానికి అలంకారం,వ్యక్తిత్వానికి అందం ఇచ్చే కళ టైలరింగ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిలివేరు శ్రావణ్,దోమకొండ నవీన్, రాచర్ల హరి,కొక్కు సైదులు,రూబెన్ సురేష్,.సతీష్,అరవింద్,రాపర్తి సతీష్,.వీరేశ్,నగేష్ శివచారి, ఆనందచారి, రవిచారి, గిరి, శేఖర్, వెన్న పార్వతి,చంద్రకళ,స్వాతి,సంధ్యారాణి,మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లిలో తాళంవేసిన ఇంట్లో చోరీ జరిగింది.దీనికి సంబంధించి ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లికి చెందిన బూరుగు లోకేశ్వర్ అను వ్యక్తి శనివారం ఉదయం తన ఇంటికి తాళం వేసి తన చెల్లెలు అయిన బూరుగు జయమ్మ ఇంటికి వెళ్లాడు. తిరిగి మధ్యాహ్న ఒంటిగంట సమయంలో వచ్చి చూడగా ఇంటి తలుపులు పగలగొట్టి బీరువా తాళం తెరిచి అందులో ఉన్న ఆరు గ్రాముల బంగారు ఉంగరం,5 వేల రూపాయల నగదును గుర్తుతెలియన వ్యక్తులు దొంగిలించినట్లు తెలిపారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**

అందరూ వెంకటేశ్వరస్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్‌పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం కొండమల్లెపల్లి మండలం బుడ్డోని తండాలో శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్,నేనావత్ కిషన్ నాయక్,ఆలయ కమిటీసభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు,స్వామివారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## పుల్లెంల పాఠశాలలో సైన్స్ ఫెయిర్



**చండూరురూరల్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**

చండూరు మండలంలో గల పుల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతి ఆధ్వర్యంలో శనివారం సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పుల్లెంల పాఠశాల విద్యార్థులతోపాటు చండూరు మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొని తాము తయారుచేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమాన్ని చండూరు మండల విద్యాధికారి వి.సుధాకర్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ పుల్లెంల పాఠశాల ఉపాధ్యాయులు, ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంపొందించుకోవాలి

**చింతపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**



సైన్స్‌ను ఇష్టంగా నేర్చుకొని నూతన ఆవిష్కరణ దిశగా ఆలోచించాలని చింతపల్లి సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఆముల్ జమాల్ అస్రా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన,సృజనాత్మకత కొత్త ఆవిష్కరణలను చేసేవిధంగా కృషి చేయాలన్నారు.విద్యార్థులు తయారుచేసిన అనేక రకాల వర్కింగ్ మోడల్‌లను,ప్రాజెక్టులను వీక్షి ంచి బాల్యదశ నుంచే విద్యార్థులంతా శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలన్నారు. సైన్స్‌పట్ల ఆసక్తి పెంచుకొని మారుతున్న కాలానుగుణంగా నూతన ఆవిష్కరణలకోసం కృషి చేయాలని అన్నారు.విద్యార్థులకు సైన్స్ ప్రాథమిక భావనలు,సైన్స్‌పట్ల ఆసక్తి పెంపొందించుకోవచ్చని,విద్యార్థులంతా భావి శాస్త్రవేత్తలుగా సమాజ నిర్మాతలుగా వెలుగొందాలని అన్నారు.కార్యక్రమాన్ని వీక్షి ంచేందుకు గ్రామంలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి వీక్షి ంచి పిల్లలను అభినందించారు.

## సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో సాన్వి సాగర్ ప్రతిభ...

**చింతపల్లి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ సందుపట్ల లక్ష్మణ్ సాగర్ ప్రేమలతల కుమార్తె సందుపట్ల సాన్వి ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ 6వ తరగతి ఎంట్రన్స్ ఎగ్జామ్ 2026లో అద్భుత ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా 1393 వ ర్యాంకు సాధించి విశిష్ట విజయం సాధించింది.ఈ విద్యార్థిని సాన్వి ప్రస్తుతం గొడకొండ్ల గ్రామంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుంది.ప్రత్యేకంగా గణిత శాస్త్రంలో 150/150 పూర్తి మార్కులు సాధించడం, కృషి,ప్రతిభ, నిదర్శనం. ప్రిన్సిపాల్ బోదాస్ శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థిని కుటుంబ సభ్యులు,స్థానిక సర్పంచ్ కాశగోని వెంకటయ్య గ్రామస్థులు సాన్వితోపాటు వారి తల్లిదండ్రులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆచరణలోనే సైన్సు అభివృద్ధి

## ఎన్.హరీందర్ ,శాస్త్రవేత్త, పర్యావరణ నిపుణులు

**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 28** నకిరేకల్ లో శనివారం రోజు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన. విద్యార్థుల ప్రయోగ ప్రదర్శన. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నంద్యాల హరిందర్ మాట్లాడుతూ సైన్స్ మూలంగానే ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు సాధ్యమైనాయని, నూతన ఆవిష్కరణలు మానవ మేధస్సుకున్న పరిధులను విస్తరించాయి . కేవలం సైన్సు గురించి ఆలోచనలు చేయడం ప్రయోగాలు చేయడం కాకుండా సైన్సును జీవితంలో ఆచరించడం ద్వారానే సైన్స్ అభివృద్ధి కాగలదని విద్యార్థులతో జరిగిన ఇష్టాగోష్ఠిలో ప్రముఖ పర్యావరణ నిపుణులు శాస్త్రవేత్త మానవ హక్కుల కార్యకర్త నంద్యాల హరిందర్ సూచించారు. కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అధ్యక్షత వహించగా ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. శ్రీనివాసాచారి కార్యక్రమాన్ని అనుసంధనం చేశారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ శాస్త్రీయ ప్రయోగాలను



హరీందర్ పరిశీలించి అభినందించారు . అనంతరం విద్యార్థుల ప్రయోగ ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శనలు ఆరింటిని ఎంపిక చేసి కీ.శే. బెల్లి సాయిలు స్మాల్ గా ప్రతిభ పురస్కార నగదు ముఖ్య అతిథి చేతులు మీదుగా ప్రధానాచార్యులు అధ్యాపకులు విద్యార్థులకు అందించారు కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్, వైస్ ప్రిన్సిపాల్ నాగు,అధ్యాపకులు, ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్ ,మధుసూదన్ రెడ్డి, డా.శంకర్, నర్సింహాచారి,శివశంకర్,రవీందర్,ఉపేందర్ ,సుభాషిణి,కార్యాలయ సిబ్బంది వెంకన్న , సుదర్శన్, కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.




# బడి పిల్లలు బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

చిట్యాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నేటి బడి పిల్లలు రేపటి బావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడ సుశీల అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన వర్షాధారిత సాగు, సేంద్రీయ వ్యవసాయం, వాయు పీడనం, గ్లోబల్ వార్మింగ్, ఆహారపు గొలుసు, ఆక్సిజన్ తయారీ, హైడ్రోజన్ తయారీ, సూర్యగ్రహణాలు వంటి ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ.పద్మజ, కోణం శ్రీనివాస్, సిహెచ్.ప్రసన్న ఎన్.సరళ, చిలకరాజు శ్రీనివాస్, ఎ.కవిత, ఎన్.సైదులు, జె మంజుల, ఎండి.సాదిక్, ఎం సౌమ్య, డి కుసుమ, పి తిరుమల, బి నవీన్, ఎంహైమావతి తదితరులు ఉన్నారు.

# వల్లాల ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

శాలిగారారం. ప్రభాతవార్త. ఫిబ్రవరి .28

శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్ మోడల్స్ చేసి అందరినీ అబ్బురపరిచారు వల్లాల ప్రైమరీ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు వచ్చి వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్ లను తిలకించి ఆనందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సైదులు హాజరై విద్యార్థులను మరియు సైన్స్ ఉపాధ్యాయులు అయిన సంపత్ కుమార్,స్వప్న, సరస్వతి, పావని, కొమురయ్య లను అభినందించారు, వీరితోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు





# అక్కెనపల్లిలో విద్యకు చేయూత

## జెడ్పీహెచ్ఎస్‌కు రూ.1.70 లక్షల విలువైన 25 బెంచీల విరాళం



**నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 27** విద్యాభివృద్ధికి అండగా నిలుస్తూ నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన దాతలు గాయం శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి ప్రశంసనీయమైన సేవ చేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం రూ.1,70,000 విలువైన 25 డ్యూయల్ డెస్క్ బెంచీలను అందజేశారు. ఇప్పటివరకు సరైన సీటింగ్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ఈ బెంచీలు ఎంతో ఉపయుక్తంగా నిలవనున్నాయి. కొత్త బెంచీలు తరగతి గదుల్లో ఏర్పాటు చేయడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ,"గ్రామ అభివృద్ధి పాఠశాలల అభివృద్ధితోనే సాధ్యమవుతుంది. భవిష్యత్తులో కూడా విద్యకు సంబంధించిన కార్యక్రమాలకు మా సహకారం కొనసాగుతుంది" అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నడింపల్లి వెంకటేశం, ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ సేవను అభినందిస్తూ, సమాజంలో మరింతమంది ముందుకు రావాలని కోరారు.

# సాందీపని పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**కట్టంగూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త,** మండల కేంద్రంలోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారము స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం పోగుల రాములు, ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగిరి, నిమ్మనగోటి ప్రసాద్, అంతటి రేణుక , పావని, ఆకాంక్ష, శ్రీలేఖ, శ్రీలేఖ్య, మంగ,ఆకాంక్ష, పద్మ,విజయలక్ష్మి ఉన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రజా ప్రతినిధులుగా, ఉన్నతాధికారులుగా, ఉపాధ్యా యులుగా ఇలా వివిధ హోదాలలో చక్కగా పనిచేసే పలువురి ప్రశంసలు అందుకున్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కట్టంగూర్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త,



సమాజంలోని ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ తెలిపారు. శనివారం కట్టంగూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో సౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల శేఖర్ మాట్లాడుతూ ప్రజలకు ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. ఎవరు కూడా తల్లిదండ్రులు తమ చిన్నారులకు బాల్యవివాహాలు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మైనం ఉమా అంబేద్కర్, జూనియర్ సహాయకులు భాగ్యలక్ష్మి, జిపిఓ అల్లావుద్దీన్, డీలర్ మాతంగి శివకుమార్, రెవెన్యూ సిబ్బంది మేడి మల్లిఖార్జున్, కాలనీ ప్రజలు మేడి వెంకన్న, మేడి విజయ్ కుమార్, ఉట్కూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీరేశం సహకారంతో పందెనపల్లిని అభివృద్ధి చేస్తా


## సర్పంచి కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**కట్టంగూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త,** నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో పందెనపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచుతానని ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం పందెనపల్లిలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కోటాలో ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులు రూ. 10 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే వీరేశం సహకారంతో గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలన్నిటిని దశలవారీగా పరిష్కరించి మండలంలోనే పందెనపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గద్దపాటి వీరేందర్, వార్డు సభ్యులు గద్దపాటి గీత చంద్రశేఖర్, గద్దపాటి పూలమ్మ, నిమ్మనగోటి పాపమ్మ, శైలజ యాదగిరి, మాజీ వార్డు సభ్యులు కుంభం సరిత, మాజీ ఉప సర్పంచి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మక్కా మసీదుకు ఏసీ బహూకరణ

చిట్యాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మున్సిపాలిటీ లోని నాలుగో వార్డ్ లో గల మక్కా మసీదుకు చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గుండ బోయిన శ్రీ లక్ష్మీ సైదులు యాదవ్ ఏసీ బహూకరించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనమా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# సమాజా నిర్మాణంలో టైలర్ల పాత్ర ఎంతో కీలకం

## ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ .ప్రభాతవార్త. ఫిబ్రవరి. 28** టైలర్స్ డే సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో టైలర్స్ యూనియన్ మరియు మేరు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన జెండాను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో టైలర్ల పాత్ర ఎంతో కీలకమని, వారి శ్రమతోనే ప్రతి కుటుంబం సంతోషంగా పండుగలు జరుపుకుంటుందని తెలిపారు. టైలర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్లు గడ్డం స్వామి బానోతు వెంకన్న టైలర్స్ యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉంది

: టీఎన్జీవోస్

**నల్లగొండ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని నాగిళ్ల మురళి కొనియాడారు. స్థానిక టీఎన్జీఓ భవన్ నందు జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి అధ్యక్షతన టీఎన్జీఓ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి, ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు కీలక పాత్ర పోషిస్తున్న గౌరవ మంతివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యంగాప్రమాద బీమా పథకం ఒక్క రూపాయి ప్రీమియం లేకుండానే, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1.2 కోట్ల బీమా పరిహారం, మరియు 60 ఏళ్ల లోపు సహజ మరణానికి రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. క్యాష్ లెస్ వైద్యం (నిబీళి) 17.07 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందించేలా నిబీళి కార్డులు మంజూరు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. నల్గొండ కార్పొరేషన్ బీళితి: నల్గొండను మున్సిపల్ కార్పొరేషన్గా మార్చడం వల్ల ఉద్యోగులకు పెరిగిన బీళితి ప్రయోజనం చేకూరిందని, ఇందుకు కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. వైద్య విధాన పరిషత్ ను డైరెక్టర్ అఫ్ సెకండరీ హెల్త్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతన పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని, అలాగే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ (వీశిళీ) విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్ బిల్లుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వెంటనే చెల్లింపులు జరపాలి.



మార్చి 5, 6, 7 తేదీలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కనీసం 500 మంది మహిళా ఉద్యోగుల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.2026 డైరీ మరియు క్యాలెండర్ల పంపిణీని పూర్తి చేస్తూ, పెండింగ్ అడ్వర్టైజ్మెంట్ ఛార్జీలను వసూలు చేయాలని మరియు సభ్యత్వ నమోదును త్వరగా పూర్తి చేయాలని కమిటీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జె. శేఖర్ రెడ్డి గారు, సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షులు నర్సింహా చారి, కార్యవర్గ సభ్యులు వంగూరు విజయ కృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు డి.ఐ.రాజు, నల్గొండ పట్టణ అధ్యక్షులు లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బి.రణదీవె, డి.సైదులు నాయక్, కె.గోవెర్ధన్ రెడ్డి, పి. ఆంజనేయులు, కె. సునీత, యస్. రామచంద్రయ్య, వెంకటరెడ్డి, బిక్షం, షఫీ, ఖాసీం, జితేందర్, పి. సుమలత, రమ్యసుధ, భాస్కర్, విజయకుమారి, అనురాధ, పద్మ, సుజాత, సత్యనారాయణ, రామకృష్ణ రెడ్డి, లక్ష్మి, క్లాస్ 4 అధ్యక్షులు భిక్షమయ్య, మల్లికార్జున్, జిల్లాలోని ఫోరమ్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శిలు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

భక్తులకు సేవలు అందించడమే టీ.జీ.ఎస్.ఆర్.టి.సి. లక్ష్యం.



**దేవరకొండ,పిబ్రవరి 28,ప్రభాత వార్త :** శ్రీరామనవమి సందర్భంగా శ్రీ భద్రాచల సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో ఉపయోగించిన పవిత్ర కోటి గోటి ముత్యాల కళ్యాణ తలంబ్రాలను భక్తులకు ఇంటి వద్దకే అందించేందుకు టీ.జీ.ఎస్.ఆర్.టి.సి.లాజిస్టిక్స్ ప్రత్యేక సేవలు అందు బాటులోకి తెచ్చినట్లు దేవరకొండ డిపో మేనేజర్ విజయ కుమారి,అసిస్టెంట్ మేనేజర్ శి సైదులు మరియు లాజిస్టిక్స్ తిగిలీ బద్రి నారాయణ తెలిపారు, భక్తులకు సౌకర్య వంతంగా నమ్మకంగా సేవలు అందించడమే టీ జీ ఎస్ ఆర్ టి సి లక్ష్యం మని తెలిపారు, భద్రాచలం వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, తలంబ్రాలు బుకింగ్ చేసుకోవాలనుకునే వారు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరిలాల్ (9154298694), కు సంప్రదించి ట్బి151/ చెల్లిస్తే బుకింగ్ చేసి రసీదు ఇస్తారని.. మరియు స్వామివారి కళ్యాణం తర్వాత తలంబ్రాలు మీకు అందించబడును అని తెలియజేశారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవము

.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

**దేవరకొండ, పిబ్రవరి 28,ప్రభాత వార్త :** నేరేడుగొమ్ము మండల కేంద్రంలో కొండపైన కొలువుదీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి జాతర కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,రామలింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు దేవరకొండ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, స్వామి దయా కరుణా కటాక్షాలతో దేవరకొండ శాంతి, సుభిక్షాలతో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు.గ్రామ నాయకులు, వేద పండితులు అందించిన ఆత్మీయ స్వాగతానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిదంగా దేవరకొండ



నియోజకవర్గ ప్రాంత రైతంగానికి సాగు నీరు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు చేబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపూర్ జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించిన సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు బండ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనను సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ ప్రారంభించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ప్రాజెక్టులను వైజ్ఞానిక ప్రదర్శనలో ఉంచారు. ప్రదర్శనను సందర్శించిన వారికి తమ ప్రాజెక్టుల పనితీరును విద్యార్థులే సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులు పాఠ్యాంశాలపై చూపుతున్న శ్రద్ధ ఈ ప్రదర్శన ద్వారా స్పష్టమవుతుందని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపడానికి ఇలాంటి సైన్స్ ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా సర్పంచ్ మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచన విధానం విద్యార్థుల్లో పెంపొందడం, విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించి ముందు ఆ నైపుణ్యం సమాజానికి తోడ్పడేలా కృషి చేయాలన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీస్తాయని వారిని అభినందించారు. అలాగే భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ను ఆవిష్కరించి కాంతి పరిక్షేపణ సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. ఆ విజయాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. విద్యార్థులు ఈప్రదర్శనలో న్యూటన్ గమన నియమాలు, పాస్కల్ సూత్రం, బెర్నోలీ సూత్రం, గ్రీన్ ఎనర్జీ, వాటర్ సైకిల్, జేసీబీ నమూనా, గురుత్వ కేంద్రం, ద్రవాభిసరణ, కాంతి పరావర్తన ధర్మాలు, ధ్వని ప్రసారం, ధ్వని శక్తి జనకం, ద్రవాలలో విద్యుత్ వాహకత వంటి అంశాలపై ప్రత్యేక నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ప్రతి నమూనా పనిచేసే విధానాన్ని వివరించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ వలిగొండ పద్మ, మాజీ వైస్ ఎంపీపీ పాలెం మల్లేష్, ఉపాధ్యాయులు కె. బుచ్చిరెడ్డి, కె. చంద్రారెడ్డి, ఎం.డి. వహీద్, యల్. నర్సయ్య, పలువురు నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త

## శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం.

ప్రతి ఒక్కరూ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి...

మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్.



**దేవరకొండ,పిబ్రవరి 28,ప్రభాత వార్త :** శనివారం బుడ్డోని తండాలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన ఆకాంక్షించారు.దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ , నేనావత్ కిషన్ నాయక్,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ పొట్ట మురళిని పరామర్శించిన... మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**దేవరకొండ, పిబ్రవరి 28,ప్రభాత వార్త :**

దేవరకొండ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ పొట్ట మురళి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఆరోగ్య



ఆసుపత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ శనివారం ఆస్పత్రికి చేరుకొని పొట్ట మురళిని పరామర్శించారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. పొట్ట మురళి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, ముదిగొండ హరిదాస్, శ్యామ్ తదితరులు ఉన్నారు.

## సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని వినతి

**:దేవరకొండ, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త :**

సర్పంచులు ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్ లకు శనివారం సర్పంచుల సంఘం దేవరకొండ మండల ఫోరం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ రేట్లను పెంచి. అలాగే సర్పంచుల గౌరవ వేతనం రూ.10 వేలకు పెంచాలని కోరారు. సర్పంచులు భరత్, బాబురామ్, సత్యనారాయణ గౌడ్,బాలు.రమేష్, మన్మధ రెడ్డి, లీలా ఉన్నారు.

## ప్రమాదం అంచున ప్రయాణిస్తున్న విద్యార్థినులు

**మోత్కూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త;**

మోత్కూర్ ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రానికి ప్రతిరోజూ చేరుకుంటున్న విద్యార్థినులు ప్రాణాలను పణంగా పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అధికారులు విద్యార్థుల రాకపోకలపై మాత్రం కనీస దృష్టి సారించలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యాసంస్థలు రవాణా సౌకర్యాలు కల్పించకపోవడంతో నలుగురు కూర్చోవాల్సిన ఆటోల్లో 12 నుంచి 15 మంది వరకు విద్యార్థినులు కిక్కిరిసిపోతూ ప్రయాణించడం రోజువారీ దృశ్యంగా మారింది. ప్రమాదకరంగా ఆటో వెనుక భాగంలో కూర్చొని వెళ్లే పరిస్థితి కనిపిస్తోంది. ఒకే సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాల్సిన విద్యార్థినులు ఆలస్యమవుతుందేమోనన్న భయంతో ఎలాగైనా చేరుకోవాలని



ప్రమాదకరంగా ఆటోల్లో ఎక్కుతున్నారు. ఏదైనా అనర్థం జరిగితే బాధ్యత ఎవరిది? అనే ప్రశ్న తల్లిదండ్రుల మనసుల్లో మెదులుతోంది. ఇతర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థినులకు స్కూల్ యాజమాన్యాలే ప్రత్యేక బస్సులు లేదా అదనపు రవాణా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఆ దిశగా చర్యలు కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో అధికారులు రవాణా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డిమాండ్ వినిపిస్తుంది.

## మహిళా సమైక్య భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం

**అడ్డగూడూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

మహిళా సమైక్య భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యంకల్పిస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని డీ.రాపాక, అజీంపేట, మానాయికుంట, లక్షి ్మదేవికాలువ, ధర్మారం గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ రూ.10 లక్షల చొప్పున నిధులతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధికి ప్రజలు సహకరించాలన్నారు. మహిళలు ఆత్మ గౌరవంగా ఉండాలని మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించిందన్నారు. అందరికీ సన్న బియ్యంతో పాటు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇళ్లకు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ముక్కామల శ్రీకాంత్,



కన్నెబోయిన లింగస్వామి, రాచకొండ రమేష్, వల్లంభట్ల రమాదేవి, మేకల మేరీ, చెడే అంబేద్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, ఎంపీడీవో శంకరయ్య, ఏపిఎం కళావతి, పిఆర్ ఏఈ మల్లేశం, సీసీలు వీవోఏలు, సంఘబంధ అధ్యక్షురాలు, ఆయ గ్రామాల ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలోనే మెరుగైన విద్యా

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

భువనగిరి మండలం తాజ్‌పూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం వైభవంగా సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన పలు నమూనాలు, ప్రాజెక్టులు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఇంత పెద్ద స్థాయిలో సైన్స్ ఫేర్ నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా తత్వం పెరుగుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకొని తమ పిల్లలను చదివించాలని ఆయన సూచించారు. తమ పిల్లల ప్రతిభను ప్రోత్సహించడానికి తల్లిదండ్రుల పాత్ర కీలకమని భవిష్యత్తులో ఇలాంటి



కార్యక్రమాలకు హాజరై ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన ఎటువంటి సహాయం కావాలన్నా ముందుండి సహకరిస్తామని, వారి విద్యాభివృద్ధికి పూర్తి స్థాయిలో అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేందర్ నాయక్, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, బొమ్మరపు లక్షీ ్మ బాలరాజ్, ఎస్.కె గాలిబియాకుబ్, ఎస్.కె హైమద్, వరిగంటి మానస నాగరాజు, గ్రామ ప్రజలు, అగ్రికల్చర్ స్టూడెంట్ యాదాద్రి మెడికల్ కాలేజ్ డాక్టర్స్ పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**రామన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యాశాఖ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, మమమమ ఆర్డి.ఓ, తాసిల్దార్లు గా ఒకరోజు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ పాత్రలలో పాలనా దక్షతలను చాటి అబ్బురపరిచారు.. మధ్యాహ్నం ఒకరోజు ఉపాధ్యాయులకు రెగ్యులర్ టీచర్లు వడ్డించగా సహపంక్తి భోజనం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను, టీచర్లు విద్యార్థుల విద్యాభివృద్ధికై, తమకై వారు చేసే కృషిని అందరితో పంచుకున్నారు. అమంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ ఈ దేశం భవిష్యత్తు నిర్మించడంలో నేటి విద్యార్థులయిన మీరు రేపటి పౌరులుగా జన్మ భూమికి మంచి పేరు తీసుకురావాలని, నేడు పోషించిన పాత్రలను నిజ జీవితంలో



నెరవేర్చుకొనుటకు కృషి చేయాలని హితబోధ చేశారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులనందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏ ఏ పి సి చైర్మెన్ బత్తిని వెంకటమ్మ, ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్, మంజుల, త్రివేణి ప్రసాద్, రేవతి, మంజుల, సరోజ, పాల్వంచ హరికిషన్, శ్రీశైలం, సునిత, నాగలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి న్యాయమూర్తి మిలింద్ కాబ్లీ

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

ఒక్సో కేసుల పరిష్కారంలో జాప్యం చేయకుండా న్యాయవాదులు ప్రత్యేక చొరవ చూపాలని పోక్సో కోర్టు ప్రత్యేక అదనపు జిల్లా న్యాయమూర్తి మిలింద్ కాంబ్లీ అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశానికి హాజరై పోక్సో కేసుల పరిష్కారం, ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత, జె జె బి కోర్టు న్యాయమూర్తి స్వాతి, సి డబ్ల్యూ సి అధ్యక్షులు బండారు జయశ్రీ, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ అనంత లక్షి ్మ, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి రవీందర్ రెడ్డి, సఖి ఒన్ స్టాప్ సెంటర్ సెంట్రల్ అడ్మిన్ విన్ని, పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ పాల్గొన్నారు.







## టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు

**మోత్కూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త;**



మోత్కూర్ మున్సిపాలిటీలో మోత్కూర్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం టైలర్స్ డేను నిర్వహించారు. టైలరింగ్ రంగానికి మార్గదర్శకుడైన విలియమ్స్ హోవే జన్మదినాన్ని పురస్కరించుకుని పాత బస్టాండ్ వద్ద వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోత్కూర్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా రవి జెండా ఆవిష్కరించి, విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిల్లా రవి మాట్లాడుతూ, ఆధునిక ఫ్యాషన్ రంగంలో మార్పులకు అనుగుణంగా టైలర్లు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. యువత టైలరింగ్ వృత్తిని స్వయం ఉపాధి అవకాశంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పోచం కనక సేన, గౌరవ అధ్యక్షులు జిల్లా వేణు, ప్రధాన కార్యదర్శి దండా సత్యం, కోశాధికారి ఎడ్ల చంద్రయ్య, సహాయ కార్యదర్శి నిలిగొండ నరసయ్య, కార్యవర్గ సభ్యులు రచ్చ ఈశ్వరయ్య, జిల్లా యాదగిరి, దునుక అంజయ్య, పుల్కరపు రాజయ్య, జుంజూరు బిక్షపతి, జవ్వాజి వెంకటేశ్వర్లు, దబ్బటి ఎల్లయ్య, పోల్కం శేషయ్య, జనిగల నరసింహ, బిరుదు శ్రీను, ఎంగలి అనిల్ కుమార్, జల్ది సత్యం, మేడిగ రవి, రేణుకుంట్ల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విజ్ఞాన సదస్సును నిర్వహించిన దుబ్బాక హై స్కూల్ విద్యార్థులు

**రామన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



మండలంలోని దుబ్బాక ప్రభుత్వ హైస్కూల్లో శనివారం విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శన లో భాగంగా విద్యార్థులు తమ ప్రతిభ పాటలను ప్రదర్శించి చూపారలను ఆకట్టుకున్నారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ భవాని, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వెంకటేశం, స్వామి ,క్రాంతి నజీర్ నాగమణి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై చైర్‌పర్సన్ దృష్టి

**మోత్కూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు అరేగూడెం ప్రాంతంలో శనివారం చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య పర్యటించారు. పారిశుద్ధ్య కార్యక్రమాల అమలును పరిశీలించి, శుభ్రత పనులు నిరంతరంగా కొనసాగించాలని అధికారులకు సూచించారు. వార్డులోని ప్రజలతో నేరుగా మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా చెత్త తొలగింపు, మురుగు కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా లోపాలు, విద్యుత్ సంబంధిత సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ సతీష్, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే ఆవిష్కరణలు చేపట్టాలి

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే సరికొత్త ఆవిష్కరణలపై ఆసక్తి పెంచుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. శనివారం పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన నేషనల్ సైన్స్ ఎక్స్ పోని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కోవాలని అన్నారు. విదార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేలా ఎగ్జిబిట్స్ ఏర్పాటు చేసిన పాఠశాల నిర్వాహకులను అభినందించి సైన్స్ ఎగ్జిబిట్ లను స్వయంగా పరిశీలించి అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి



శిరీష నవీన్, పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, ఎ.జి.యం సుజిత, కో ఆర్డినేటర్. వెంకట్,ప్రిన్సిపల్ శ్రీనివాసాచారి, ముసుమ, ఉపేందర్, డీన్. సోమయ్య, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## వినతిపత్రం అందచేత

మాడుగులపల్లి, ఫిబ్రవరి 28ప్రభాత వార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి, తెలంగాణ వ్యాప్తంగా, మహిళలకు ఉచిత బస్సు ప్రయానాన్ని అందిస్తుండ గా, మండలంలోని, మాచన పల్లి, ధర్మపురంకన్నెకల్, గోపాల పురం, దాచారం, కేశవాపురం, గారకుంటపాలెం గ్రామాలకు, ఇప్పటికి బస్సు సౌకర్యం లేదని, రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న ఉచిత బస్సు ప్రయానానికి, మండలంలోని అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో, అత్యవసర సమయంలో, సొంత వాహనాలపైనే, ఆటోలపై ఆధారపడి ఇబ్బందికరమైన ప్రయాణం చేయాల్సి వస్తుంది, కనుక మండలంలోని మాచన పల్లి, కన్నెకల్, గారకుంట పాలెం మీదుగా నిడమనూరు వరకు బస్సు సౌకర్యం కల్పించాలని శనివారం



నల్లగొండ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి కీ, కన్నెకల్ సర్పంచ్ సర్నాల నాగరాజు ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు.వారి వెంట ధర్మపురం సర్పంచ్,గారకుంట పాలెం సర్పంచ్ కృపాకర్, కేశవ పురం సర్పంచ్ సరిత,ధర్మపురం సర్పంచ్ దశరథ, దాచారం సర్పంచ్ జానయ్య తదితరులున్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్లు

మాడుగులపల్లి, ఫిబ్రవరి 28ప్రభాతవార్త

ఇందిరమ్మ రాజ్యం లోనే నిజమైన లబ్ధిదారులకు, పేదలకు సొంత ఇంటికల నేర వేరుతుందని,మండలంలోని గంధ్ర వాని గూడెంలో, పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం లో స్థానిక శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఇది పేదల ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రజా పాలనలో, ప్రజలకు, ప్రజా శ్రేయస్సు కే, అధిక ప్రాధాన్యత ఉంటుందని గత, బిఆర్ఎస్ హయాంలో, గ్రామలలో ఏ ఒక్క పేదవాడికి ఇండ్లు కట్టించిన దాఖలాలు లేవని, కనీసం పట్టణాలలో అక్కడక్కడ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించినా, అవికూడా లబ్ధిదారుల పంపిణికి నోచుకోలేదని, అవి సిదిలావస్థలో,నాణ్యత లోపంతో అర్ధంతరంగా నిలిచిపోయాయని, కనుకనే ఇందిరమ్మ ప్రభుత్వం లో, ప్రతి పేదవాడికి, ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇచ్చే బాధ్యత,సొంత ఇంటికలను



నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని మాట్లాడారు. కార్యక్రమం లో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చింత కుంట్ల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బొబ్బిలి కావ్య శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు చింత కుంట్ల వెంకట్ రెడ్డి, గ్రామస్తులు తది తరులున్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి



మాడుగులపల్లి, ఫిబ్రవరి 28ప్రభాతవార్త

ఇంటర్ పబ్లిక్ పరీక్షలు (ఐపిఈ) జరుగుతున్న వేళ, జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు, మాడుగులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి,అదనపు కలెక్టర్ జీ.వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు అందుబాటులో ఉండి, సబ్జెక్ట్ ల వారిగా వారికున్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలనీ, పరీక్షల వేళ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, విద్యార్థుల హాజరు, హాస్టల్ రికార్డులు, రిజిస్టర్ లను పరిశీలించి, స్వయంగా విద్యార్థులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.వారి వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంశీదర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్,కేజీబివీ ఉపాధ్యాయినీలున్నారు.

## మీటర్ రీడింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి




మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

విద్యుత్ శాఖలో పని చేస్తున్న మీటర్ రీడింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శనివారం కార్మికుల నుంచి వినతి పత్రం అందుకొని మాట్లాడారు. 15 సంవత్సరాలకు పైగా విద్యుత్ శాఖలో మీటర్ రీడింగ్ తో పాటు లైన్మెన్ లకు సహాయకులుగా ప్రాణాలు పణంగా పెట్టి కరెంట్ స్తంభాలు ఎక్కి పనులు చేస్తున్నారన్నారు. ఈ నెల 2నుంచి చేస్తున్న సమ్మె పరిగణలోకి తీసుకోని వీరి సేవలు గుర్తించి 30 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, సీతారాములు, మునీర్, శ్రీకాంత్, సైదా, అజయ్ నాయక్, మనసురాలి, కోటేష్ రావు, నాగార్జున, కరుణాకర్ రెడ్డి, శ్రీను, వినోద్ కుమార్, రాము, మహేష్, నాగరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుదాఘాతంతో పాడే గేదె మృతి

వేములపల్లి ,ఫిబ్రవరి 28 ప్రభాత వా

వేములపల్లి మండల పరిధిలో తిమ్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన లేకిరెడ్డి సంజీవరెడ్డి కు చెందిన పాడి గేదెను పొలానికి తీసుకెళ్తుండగా గ్రామంలోని రహదారికి పక్కగా ఉన్న విద్యుత్ స్తంభానికి సపోర్టు వైరు గా ఉన్నది తీగ తగలడంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడి గేద విలువ రూ.60 వేలు ఉంటుందని తెలిపారు. గేదె విద్యుదాఘాతంతో మరణించిన విషయం తెలుసుకొని పశు వైద్యదికారులు , విద్యుత్ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని విచారణ చేశారు.



## మిర్యాలగూడ




## ఉచిత పశువైద్య శిభిరం ఏర్పాటు

మాడుగులపల్లి, ఫిబ్రవరి 28ప్రభాతవార్త



పశు గణాభివృద్ధి, ప్రాథమిక పశువైద్యాశాల ఆధ్వర్యంలో, మండలంలోని ఇసుక బావిగూడెం గ్రామంలో లో,మర్చి 2 న ఉచిత పశు వైద్య శిభిరం నిర్వహిస్తున్నందున,గ్రామానికి చెందిన పాడి రైతులు,పరిసర గ్రామాల పాడి రైతులు ఈ పశు వైద్యా శిభిరం లో పాల్గొని పశువులలో నెలకొన్న సమస్యలపై సలహాలు సూచనలు పొందాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ పాడి రైతుల కు సూచించారు.

## సమాజాభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకం

### సర్పంచ్ వెంకట్ రెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త:.



సమాజ అభివృద్ధి తో పాటు మానవాళి మను గడకు దోహదపడే సైన్స్ పాత్ర కీలకమని సర్పంచ్ బెడుదూరు వెంకటరెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా శనివారం మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన వివిధ ప్రాజెక్టులపై విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలు వీక్షి ంచిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల రూపొందించిన పలు ప్రాజెక్టులు సమాజాన్ని ఆలోచింపజేసేలా ఉన్నాయని ఇలాంటి ఎన్నో నూతన ఆవిష్కరణలు చేపట్టి వారు ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ నరసింహ, ఉపాధ్యాయ బృందం జగన్, గోపి, యాదగిరి, వెంకటాచారి, కోటయ్య, ఏడుకొండలు, విజయ్ తదితరులున్నారు.

## ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ



మిర్యాలగూడ,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణానికి చెందిన చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ముందుకొచ్చారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్లలను హమీద్ షేక్ పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పలు ముస్లిం కుటుంబాలకు ప్రతి ఏడాది రంజాన్ కిట్లను అందజేసిన డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈకార్యక్రమంలో మసూద్, ముజీబ్ రెహ్మాన్, నజీర్, బాబా, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జనసేన ధ్యేయం

### జనసేన వార్డును ఆదర్శవంతంగ తీర్చిదిద్దడమే లక్ష్యం

### ప్రముఖ సినీ నటులు,జనసేన నాయకులు తనీష్ అల్లాడి



**నేరేడుచర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** ప్రజా సంక్షేమమే జనసేన పార్టీ ధ్యేయమని ప్రముఖ సినీ నటులు, జనసేన నాయకులు తనీష్ అల్లాడి అన్నారు, శనివారం స్థానిక మున్సిపాలిటీలో 13వ వార్డులో జనసేన కౌన్సిలర్ అరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు గెలుపొందడంతో గెలుపుకు కృతజ్ఞతగా ఆ వార్డు సభ్యులతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంతో పాటు వార్డు ప్రజలకు ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 14 వ వార్డు కౌన్సిలర్ గా అర్రూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు గెలుపొందడంతో జనసేన వార్డుగా రూపొందిందని పేర్కొన్నారు, తెలంగాణలో జనసేన కి మొదటి గెలుపు మొదటి అడుగు ఆరూరి విజయలక్ష్మి ద్వారా వచ్చిందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలు ప్రజాసేవే ప్రధమం తప్ప ఓట్ల కోసం కాదన్నారు. సహజంగా అధికారంలో ఉన్న పార్టీకే ఎక్కువ సీట్లు ఓట్లు పడటం జరుగుతుంది కానీ ఇక్కడున్న ప్రజలు మార్పు కోసం కొత్త నాంది పలకాలని జనసేన పార్టీకి మద్దతు ఇచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. విజయలక్ష్మి నాగేశ్వరరావు నేతృత్వంలో వార్డు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. అంతకుముందు వార్డులో ఇంటింటికి తిరుగుతూ జనసేన పార్టీకి ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. తదనంతరం వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు మాధవరెడ్డి మణికంఠ గౌడ్, గైనకాలజిస్టులు కె. ప్రియాంక శ్రీజ జనరల్ సర్జన్ తిరుమల్ పారామెడికల్ సిబ్బంది శాంతి, బాలరాజ్ రెడ్డిలు వైద్య సేవలు అందించి అవసరమైన వారికి మందులు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి మంచి స్పందన లభించగా సుమారు 500 మందికి పరీక్షలు చేశారు.




## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నేరేడుచర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అలివేలు మాట్లాడుతూవిద్యార్థులు, ఉపాధ్యా యులు గా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారని పేర్కొన్నారు, సూపర్ పాలన దినోత్సవం వలన విద్యార్థులకు చదువు పట్ల అవగాహన పెరుగు తుందనన్నారు.విద్యాశాఖ మంత్రిగా శ్రావ్య,జిల్లా కలెక్టర్ గా నిషి, డీఈవోగా నాజియా, డీఈవోగా మోక్షశ్రీ, ప్రధానోపాధ్యాయులుగా సుదీక్షలు వ్యవహరించారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.ఎల్లయ్య, శ్యాంప్రసాద్, అరుణ,జ్యోతి, అనిత, నాగమ్మ,రేణుక, ఏ ఏ పీసీ చైర్మన్ కోడి లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్ డి ఆర్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త :**



హుజూర్ నగర్ పట్టణం లోని ఎండిఆర్ హైస్కూల్ లో శనివా రం సివి రామన్ స్కేటరింగ్ ఆఫ్ లైట్ ను కనుగొన్న సందర్భంగా నిర్వహించే జాతీయ సైన్స్ డే ను ఉపాధ్యాయులు విద్యార్థులు, చాలా గొప్పగా నిర్వ హించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి తరగతి నుంచి విద్యార్థిని విద్యా ర్థులు గొప్ప సైన్స్ ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఇస్రో లో రూపొందించే సాటిలైట్ లాంచింగ్ వెహికల్ తయారు చే సి ప్రశంసలు పొందారు. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్ ఈ వో సైదా నాయక్, ఎం డి ఆర్ విద్యా సంస్థ చైర్మన్ మేరెడ్డి దా మోదర్ రెడ్డి ప్రిన్సిపల్ నలబో లు భూపాల్ రెడ్డి ఏవో నర్సిరెడ్డి అలాగే సిఆర్పి సైదులు బ్రహ్మం సైన్సు ఉపాధ్యాయులు, చిన్న బాబు, భద్రాద్రి బాబు, సునీత, రిజ్వాన లు ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొనగా అదేవిధ ముగా రోస్ డే ను కేజీ సెక్షన్ విద్యార్థులు నిర్వహించి విజయ వంతం చేశారు

## విద్యార్థులు మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలో గల రెయిన్ సిమెంట్స్ లిమిటెడ్, ప్రియానగర్ కాలనీలో గల ప్రియా ఎడ్యుకేషనల్ అకాడమీ స్కూల్లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాలను వైజ్ఞానిక శాస్త్రప్రదర్శన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్ ఆవుల సీతారామిరెడ్డి మాట్లాడుతూ శాస్త్రజ్ఞానముతోనే భవిష్యత్తు, అభివృద్ధి సాద్యమవుతుందని విద్యార్థులలోని జిజ్ఞాసావంతమైన స్వభావాన్ని పెంపొందించుకొని మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ మోడల్స్ పరికరములు సందర్శకులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో డిప్యూటీ జనరల్ మేనేజర్ చెరుకువాడ వెంకటేశ్వరరావు, మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ ఓ.శౌరిబాబు పరిశ్రమ అన్నివిభాగాల అధికారులు, ఉద్యోగులు స్కూలు ఉపాధ్యాయులు, విధ్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక సంధర్శకులు, పరిశ్రమ, పాఠశాల సిబ్బంది అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సైన్సుపట్ల శ్రద్ధవహించి అభివృద్ధి చెందాలి

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాలను విధ్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ పరికరాల ప్రదర్శనా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భముగా మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ సైన్స్ పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించి అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో ఉన్న 160 మంది విద్యార్థులకు సైన్స్ బోధనాకార్యక్రమాలను పాఠశాలలో గల ప్రయోగశాల ద్వారా ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దటమే తమ ప్రధాన ఆశయమని అన్నారు. విద్యార్థులు తయారుచేసిన టెలిస్కోప్ ద్వారా నక్షత్రాలను వీక్షించారు. టెలిస్కోప్ ఉపయాగాలను వివరించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి పొనగండ్ల నారపరెడ్డి, ఓరుగంటి నాగేశ్వరరావు, సత్యనారాయణప్రసాద్ పాటు ఉపాద్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## రేవూరు జడ్.పి. పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



మండలంలోని రేవూరు గ్రామములో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా సైన్స్ వర్క్ షాపు వైజ్ఞానిక ప్రదర్శనలు, విధ్యార్థులు తయారుచేసిన సైన్స్ మోడల్స్, ప్రధర్శనకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో ప్రధానోపాద్యాయురాలు షేక్ ఫాతిమాబేగం, ఉపాధ్యాయులు నర్సింగరావు, శ్రీరంగరాజు, రామలింగేశ్వర రావు, శ్రీనివాసరావు, తబిత, రవి, నాగవాసవి తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే

**నేరేడుచర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లో శనివారం టైలర్స్ డే ని ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద అధ్యక్షుడుఎస్ కే చాంద్ పాషా జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ నేరేడుచర్ల లో ఇందిరమ్మ ఇల్లు 50 సంవత్సరాల నిండిన వాళ్ళకి పింఛన్లు నిరుపేదలైన టైలర్స్ కి కుట్టుమిషన్లు అందజేయాలని కోరారు అనంతరం ఎస్ కే చాంద పాషా, బత్తిని శీను లను ఘనంగా వర్కర్స్ సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎస్ కే బషీర్ ఎస్ కే సైదులు రాము రాజేష్ ఎస్ కే లతీఫ్ ,రెబ్బ సత్యనారాయణ ,నరేష్ శ్రీనివాస చారి ,బాలకృష్ణ ఎర్రమాద సైదులు ,లక్ష్మయ్య, అంజయ్య, రమేష్ ,మీరా, రఫీ ,వెంకన్న వెంకటేశ్వర్లు, శ్రీను ,అనిత ,పద్మ, లలిత, వెంకటయ్య, జోసెఫ్ , లక్ష్మయ్య, బాల సైదా, ఆనంద్, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు

## వైకుంఠపురంలో పౌర హక్కుల దినోత్సవం



**నేరేడుచర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** నేరేడుచర్ల మండలం వైకుంఠా పురం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వ హించారు, ఈ సందర్భంగా ఎస్ ఐ రవీందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కులకు భంగం కలగకుండా , వారికి ఏమైనా సమస్యలు ఉంటే గ్రామాలకు వెళ్లి తెలుసుకొని పరిష్కరించే క్రమంలో భాగంగా పౌరవోక్కుల దినోత్సవాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జం భవాని కార్యదర్శి ఒరియా నాయక్, ఆర్ ఐ నరసయ్య హాస్టల్ వార్డెన్ దేవదాస్ అంగన్వాడి టీచర్ జ్యోతి, గ్రామపంచాయతీ అధికారి అశోక్ వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఆలయం లో ఘనంగా అష్టోత్తర శతఘటాభిషేకం ..ముగిసిన యాదాద్రి బ్రహ్మోత్సవాలు .



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో





జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం స్వామి అమ్మవార్లకు జరిగిన అష్టోత్తర శతఘటభిషేకంతో గత 11 రోజులుగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి ఈ సందర్భంగా ఉదయం స్వామి అమ్మవార్లకు 108 వెండి కలశాలను ఒక పీఠంపై పాంచరాత్రాగమా శాస్త్ర సిద్ధాంతం ప్రకారం ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేశారు వాటిలో ఆలయ అర్చకులు రుత్వికులు 108 రకాల ఔషధాలు ఓషధులు పండ్ల రసాలు వనమూలికలు తదితర వాటిని ఆ కలశం లో వేసి వాటికి ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం వాటిపై 108 కొబ్బరికాయలను ఏర్పాటు చేసి వాటిపై పసుపు కుంకుమలతో వివిధ రకాల పుష్ప మాలికలతో సౌభాగ్యమానంగా అలంకారం చేసి వాటికి పాంచరాత్ర ఆగమశాస్త్ర సిద్ధాంతానుసారం పూజలను నిర్వహించారు అనంతరం ఆలయ దేవస్థాన చైర్మన్ నరసింహమూర్తికి కమిషనర్ హనుమంతరావుకి ఈవో భవానీ శంకర్ కు కంకణ ధారణ చేశారు అనంతరం ఆ కళాశాలతో స్వయం భూ మూర్థులకు సుమారు మూడు గంటలపాటు అభిషేకాలను ఆలయ అర్చకులు చదివే పంచ సూక్తాలు, పంచోపనిషత్తులు, దశశాంతులు, చతుర్వేద పారాయణాలతో, సుమారు మూడు గంటల పాటు అభిషే కాలను గావించారు. అనంత రం స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికల తో శోభాయ మానంగా అలం కారం చేసి ఈ దర్శనం క్యూలై న్లో వేచి ఉన్న భక్తులకు దర్శనాన్ని ప్రసాదించారు అలాగే తీర్థప్రసాదాలను వినియోగించారు. అనంతరం 108 కళాశాలకు ముందు ఏర్పాటు చేసిన ప్రధాన కలశంతో ఆలయ ప్రధాన అర్చకులు గర్భాలయం చుట్టూ మూడు ప్రదక్షిణాలు భావించి స్వామి అమ్మవార్లకు ప్రధాన కలశంతో అభిషేకం చేశారు. దీంతో గత 11 రోజులుగా జరుగుతున్న ఆర్థిక బ్రహ్మోత్సవాలు ముగిసినట్టు అయ్యాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ నర్సింహ మూర్తి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఈఓ భవాని శంకర్, డీఈఓ దౌర్భాల భాస్కర శర్మ, ఏఈఓ రఘు, ఆలయ అధికారులు నటరాజ్ సీతారామచార్యులు అధికారులు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## త్రిపుర గవర్నర్ ను సత్కరించిన బిజెపి బృందం



**రాజాపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్ర సేనారెడ్డి ని శనివారం కలిసిన రాజాపేట బిజెపి బృందం సన్మానించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని అయన దర్శించుకున్న సమయం లో జిల్లా బిజెపి అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గవర్నర్ను కలిసిన వారిలో రాజపేట సర్పంచి కోయ మధు, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాయతి బాల్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి బింగి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు



**యాదగిరిగుట్ట ఫిబ్రవరీ 28, (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవస్థానం లో శనివారం ఉదయం త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్ర సేనారెడ్డి, హైదరాబాద్ కాంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు వేర్వేరుగా కుటుంబ సమేతంగా స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు.ఈ సందర్బంగా వచ్చిన అతిధులకు ఆలయ అర్చకులు పూల మాలతో స్వాగతం పలికారు. అనంతరం అతిధులకు గర్భలయం లో స్వామి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయన కు వేద మంత్రాలతో ఆలయ అర్చ కులు, వేద పండితులు ఘనంగా ఆశీ ర్వచనం చేశారు. ఈ కార్యక్రమం లో దేవాదాయ శాఖ కమీషనర్ హనుమంతరావు, డి ఈ ఓ దోర్భాలా భాస్కర్ శర్మ,ఈఓ భవాని శంకర్ ఆలయ ప్రధానానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు, మాదవ చార్యులు, శ్రీనాథచార్యులు, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.




## యాదాద్రి చరిత్ర లో మొదటి సరిగా వేద సదస్యం



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నర్సిం హా స్వామి దేవస్థానంలో మొదటి సారిగా బ్రహ్మోత్స వాల చివరి రోజు శనివారం ఆలయ అర్చకులు, అధికారులు కలిసి వేద సదస్యంను నిర్వహించారు. ఇందులో సుమారు 25మంది వేద పండితులకు ఉత్సవాల్లో భాగంగా వేద పండితులచే తొలిసారిగా చతుర్వేద పారాయణం ను ఏర్పాటు చేశారు. తదుపరి దేవస్థానం అధికారులు, వేద పండి తులకు ఘన సన్మానం గావించారు. ఈ ఈ కార్యక్రమంలో దేవస్థానం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఈవో భవాని శంకర్ డిఈఓ దౌర్భాల భాస్కర్ శర్మ ఆలయ ఏఈఓ రఘు, ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు సురేంద్ర చార్యులు మాధవాచార్యులు ఆలయ అర్చకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల లేక ఇబ్బందులు ..బీసీ హాస్టల్ రాజపేటకు వచ్చేనా.

**..రాజాపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

ఉన్నత చదువు వ్యక్తితో పాటు ఆర్థికంగా కుటుంబం మెరుగైన సమాజంతో మేలు జరిగేందుకు ఉపయోగముంటుంది. కానీ ఇప్పటికీ ఉన్నత చదువులు చదివేందుకు కళాశాల లేని మండలం గా రాజపేట ఉన్నది. రాజాపేట కోట చరిత్ర ఘనంగా ఉన్నా కళాశాలలు లేక అభివృద్ధి శూన్యం గా ఉన్నది. రాష్ట్రంలో మారుమూల మండలాల్లో కూడా జూనియర్ కాలేజీ లు, డిగ్రీ కాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీలు, ఐటిఐ కాలేజీ లు ఉన్నాయి. కానీ రాజాపేట ఎందుకో వెనక పడ్డది. కారణం రాజకీయంగా గట్టిగా అడిగేవారు లేకనా ? లేక ప్రజలు గట్టి నిరసన తెలపకనా? లేక మండలలో చదువు పట్ల చిత్తశుద్ధి విషయం లో ఐకమత్యం లేకనా మండల కేంద్రంలో ఇంటర్ డిగ్రీ కళాశాల లేకపోవడం ఇందుకు నిదర్శనంగా కనబడుతున్నది. బీసీ హాస్టల్ రాజపేటకు వచ్చేనా...గత ప్రభుత్వంలో రాజపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే బిసి హాస్టల్ మంజూరు కాగా భవనం లేదని సాకుతో ఆలేరులో కొనసాగిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి రాజపేటలో బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత ఎన్నికల ముందు ప్రస్తుత ఎమ్మెల్యే రాజపేటలో బీసీ హాస్టల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు. దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక కొందరు మధ్యలోనే మానేసిన సందర్భాలు ఉన్నాయని విద్యార్థినిల తల్లిదండ్రులు అంటున్నారు. రాజాపేట మండలానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ఐటిఐ కాలేజీ మంజూరు చేసి రాజాపేట మండలం లోని విద్యార్థులకు మేలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. విద్యార్థులు పక్క మండలాలకు చదువుకోడానికి వెళ్లే సమయం మిగులుతుందని,పేరెంట్స్ కి ఖర్చులు కూడా మిగులుతాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కళాశాల లను సాధించే విషయం లో ఒక కమిటీ వేసి ప్రజాప్రతినిధులందరూ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ప్రజలు కోరుతున్నారు.మూతపడ్డ పలు హాస్టళ్ళు రాజపేట మండల కేంద్రంలో ఎస్సీ బాలికల వసతిగృహం, పారుపల్లి బాలుర వసతి గృహం, రఘునాథపురం బాలురవసతి గృహాలు పక్కా భవనాలు ఉన్నప్పటికీ మూతపడ్డాయి. విద్యార్థులు లేరనే సాకుతో మూతపడినట్లు అధికారులు తెలిపారు. ఉన్న భవనాలు వినియోగంలోకి తేకపోవడంతో శిథిలావస్థలోకి చేరుకుంటూ ఆకతాయిలకు ఆ సాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయని వెంటనే వినియోగంలోకి తేవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చైర్మన్ గుడిపాటి ప్రత్యేక శ్రద్ధతో గట్టెక్కనున్న మదర్ డైరీ.

**. రాజాపేట ఫిబ్రవరి 28 ప్రభాతవా**

పీకల లోతు కష్టాలు నష్టాలలో కూరుకుపోయిన మదర్ డైరీ కి మంచి రోజులు రానున్నాయి. చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి డైరెక్టర్లతో కలిసి చేసిన కృషి త్వరలో ఫలించనుంది. దీంతో మదర్ డైరీ లోని 500 ఉద్యోగుల ఉద్యోగ భద్రత, వేలమంది పాడి రైతుల శ్రేయస్సు కు డోకా లేకుండా పోతుందని నమ్మకం ఏర్పడింది. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎన్డీడిపితో ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఉద్యోగులను వాడి రైతులను సంస్థ శ్రేయస్సు లను దృష్టిలో పెట్టుకుని మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. దీంతో ఉమ్మడి రెండు జిల్లాల పాడి రైతుల బకాయి బిల్లుల చెల్లింపు తో పాటు, మదర్ డైరీ కి కొద్ది కాలం తర్వాత పూర్వవైభవం రానుంది. రాను రాను సబ్సిడీపై దాణా



మందులు ఆర్థిక వెసులుబాటు ఉద్యోగ భద్రత మార్కెటింగ్ రంగంలో ప్రైవేటు డైరీలతో దీటుగా కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో పాలు పోసిన రైతులు తిరిగి మాతృ సంస్థకు వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పాడి రైతుల కుటుంబ సభ్యులకు ధీమా కల్పించే విధంగా మున్ముందు గుడిపాటి పాలకవర్గం అడుగులు వేస్తుందని ఆశిస్తున్నారు.

## కౌన్సిలర్ తుమ్మేటి పాండు ను సన్మానించిన సర్పంచ్

**తుర్కపల్లి ,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో భువనగిరి హుస్నాబాద్ 14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందిన తుమ్మేటి పాండు యాదవ్ ను గ్రామ సర్పంచ్ బొత్త రాములు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల యల్లేష్ గ్రామస్తులు ,పాల్గొన్నారు

# పెన్షనర్లు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**తిరుమలగిరి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.**

పెన్షనర్లు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తిరుమలగిరి చైర్ పర్సన్ రఘునందరెడ్డి కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో సంకెపల్లి విఠల్ రెడ్డి అధ్యక్షతన సామూహిక జన్మదిన వేడుకలు శనివారం పెన్షనర్స్ భవన్లో జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ పెన్షనర్లు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ, తీర్థయాత్రలు వెళ్లాలని, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తిరుమలగిరిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తూ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతానని తెలిపారు. ఫిబ్రవరి మాసంలో జన్మించిన పెన్షనర్లు వంగాల నర్సయ్య, కందుకూరి కృష్ణమాచారి, మెరుగు నాగమణిలచే కేక్ కట్ చేయించి గిఫ్ట్, శాలువాలతో సన్మానించారు. అనంతరం పెన్షనర్లు నూతనంగా ఎన్నికైన చైర్



పర్సన్ రఘునందన్ రెడ్డిని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు మందడి పద్మారెడ్డి, సారంగుల నర్సయ్య, కాకి వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి బన్వరి నర్సయ్య, కోశాధికారి సిహెచ్ పుల్లయ్య, సంకేపల్లి సత్తిరెడ్డి, ఉప్పల పద్మమ్మ, కేసిడి రామిరెడ్డి, ఎన్ వెంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ డయాగ్నస్టిక్స్ అండ్ స్కాన్ సెంటర్ సీజ్

**.సూర్యాపేట కలెక్టరేట్, ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త)**

: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆపిల్ దయాగ్నస్టిక్స్ అండ్ స్కాన్ సెంటర్లో సోనాలజిస్టుగా ప నిచేస్తున్న డా. సోమ కిరణ్ విషయమై హైకోర్టు ఉత్తర్వుల మేరకు పునర్విచారణ నిర్వహించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు. ఈ విచారణను కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, సూర్యాపేట అధ్యక్షతన చేపట్టినట్లు అధికారులు తెలిపారు. విచారణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ సమగ్రంగా పరిశీలన జరిపి, డా. సోమ కిరణ్ సోనాలజిస్ట్ ప్రాక్టీస్ చేయుటకు అర్హులు కాదని తేల్చింది. కమిటీ నివేదిక ఆధారంగా సంబంధిత నిబంధనల ప్రకారం ఆపిల్ దయాగ్నస్టిక్స్ అండ్ స్కాన్ సెంటర్ను శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో చట్టవిరుద్ధంగా అల్ట్రాసౌండ్, స్కాన్ సేవలు



అందిస్తున్న వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ స్పష్టం చేశారు. ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన పక్షంలో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## భారత్ అందరిది.. ద్వేషానికి తావు లేదు

**-పి సి సి ఉమెన్స్ వైస్ ప్రెసిడెంట్ డా. రేఖా బోయలపల్లి**

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త)**

:భారతదేశం వైవిధ్యంలోని ఐక్యతకు ప్రతీక అని, దేశ నిర్మాణంలో అన్ని మతాలు సమాన పాత్ర పోషించాయని మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖా బోయలపల్లి అన్నారు. ద్వేషం, విభజనకు దారితీసే చర్యలు భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు.ఆమె మాట్లాడుతూ ఆధునిక భారత విద్యకు మార్గం చూపిన మోలానా అబుల్ కలాం ఆజాద్, ప్రపంచానికి భారత శాస్త్ర గర్వాన్ని చాటిన డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం, స్వాతంత్ర్య సమరయోధుడు అశ్ఫాకుల్లా ఖాన్ వంటి మహనీయులు భారత వైవిధ్యానికి ప్రతీకలని గుర్తుచేశారు. వేలాది ముస్లిం సైనికులు సరిహద్దుల్లో దేశాన్ని కాపాడుతున్నారని, భారత్ అందరి రక్తంతో నిర్మించబడిన దేశమని తెలిపారు."ఈ రహదారి ముస్లింలకు కాదు" వంటి బోర్డులు కనబడటం రాజ్యాంగంపై ప్రత్యక్ష దాడి అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులను సహించడం దేశ సమగ్రతకు ప్రమాదకరమని హెచ్చరించారు. నాయకత్వం 140 కోట్ల భారతీయులను సమానంగా చూడటం, వారి హక్కులను రక్షించడం తన ప్రాథమిక బాధ్యతగా భావించాలన్నారు.భారత జాతీయ కాంగ్రెస్ ఎప్పటికీ రాజ్యాంగ పరిరక్షణ, సమానత్వం, న్యాయం కోసం నిలబడుతుందని డా. రేఖా బోయలపల్లి స్పష్టం చేశారు. ద్వేషం దేశాన్ని బలహీనపరుస్తుందని, ఐక్యతే భారత శక్తి అని ఆమె పునరుద్ఘాటించారు..



## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని కలిసిన గ్రామస్తులు

**తుంగతుర్తి . ఫిబ్రవరి 28. (ప్రభాత వార్త)**



గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి నీ తుంగతుర్తి మండలం గానుగు బండ గ్రామస్తులు శనివారం హైదరాబాదులో లోక్ భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా ,బోకేతో సన్మానించారు. అనంతరం గ్రామ సమస్యలను వివరించారు. వారు స్పందించి గ్రామంలో 50 లక్షల సి సి రోడ్లు ,కర్విరాల నుండి వెంపటి వరకు బిటి రోడ్డు ,గ్రామానికి 50 లక్షల రూపాయలతో బీసీ కమిటీ హాల్, గ్రామంలో 50 ఇండ్లను కోరగా సానుకూలంగా స్పందించి రాష్ట్ర గవర్నర్ కు లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ భవనానికి వారి ఇంటిని కోరగా తమ సోదరుడితో మాట్లాడిన తర్వాత రాసి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి వెంకటమ్మ కర్ణాకర్ ,మాజీ ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్ ,మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి ,వార్డు సభ్యులు ఆశాలు ,వెంకన్న ,మాజీ ఎంపీటీసీ దుర్గయ్య ,రామచంద్రయ్య, సోమయ్య ,రవి ,సతీష్, సైదులు, రమేష్, నల్లు అశోక్ రెడ్డి, నల్లు చిత్తరంజన్ రెడ్డి ,భీమిరెడ్డి దయాకర్ రెడ్డి ,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం పాఠశాలలో ఆటల ప్రపంచం పార్క్ ప్రారంభం



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త)**

:జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల కోసం రూ.80 వేల వ్యయంతో రూపొందించిన ఆటల ప్రపంచం పార్కును శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ పార్కును దాత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల పూర్వ విద్యార్థి కుంభం రాంమూర్తి ఎంఈఓ బాలునాయక్, సర్పంచ్ బింగి కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కుంభం రాంమూర్తి మాట్లాడుతూ, నేటి కాలంలో చిన్నారులు సెల్ఫోన్ల మోజులో పడిపోతూ ఆటపాటలతో కూడిన అసలైన బాల్యాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఆటల పార్కులు వారి శారీరక-మానసికాభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు.కార్యక్రమంలో హెచ్ఎం విమలకుమారి, ఏపీఎస్ చైర్పర్సన్ కాగితాల కరుణ, రిటైర్డ్ టీచర్ ఎల్లంల కొమిరెల్లి, పూర్వ విద్యార్థి పోలెబోయిన కిరణ్ కుమార్, టీచర్లు సీహెచ్ వెంకటేశ్వర్లు, జి ఇందిర, జి మంజుల, సీహెచ్ నాగరాజు, వి యాదగిరి, ఆర్ నాగరాజు, బి రమేష్, హారిక, కుంభం జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి



**మోతె,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త..**

.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి" అని సీఐ రామకృష్ణారెడ్డి సూచించారు. శనివారం సింగరేణి పల్లె టోల్ ప్లాజా వద్ద పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, హెల్మెట్, సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, వేగ పరిమితులను కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనం నడపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్కుమార్, పోలీసు సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి భవనానికి భూమి పూజ


**మోతె, ఫిబ్రవరి 28 ప్రభాత వార్త..**



.మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న శ్రీ శక్తి భవనానికి శనివారం సర్పంచ్ అక్కినపల్లి శ్రీరాములు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రంగారావు, ఉపసర్పంచ్ కందిమల్ల సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు నిమ్మల రవి, దండుగల భద్రమ్మ, బైరు పొంగు స్వర్ణలత ,గ్రామ పంచాయతీ కార్యదర్శి సౌమ్య, నిమ్మరబోయిన లింగయ్య ,సంఘబంధం అధ్యక్షురాలు ఆరే నిర్మల, వి.ఓ. ఏ నాగమణి, హాజరయ్యారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**మోతె ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



..జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రావిపహాడ్ ప్రాథమిక పాఠశాలలో శనివారం బాలసభ నిర్వహించారు. విద్యార్థులు వివిధ శాస్త్రీయ అంశాలపై నమూనాలు, చిత్రలేఖన ప్రదర్శనలు ఏర్పాటు చేసి ఆకట్టుకున్నారు.జిల్లా మానిటరింగ్ టీం సభ్యులు శ్రీనివాస్, దయాకర్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. బాలసభల ద్వారా నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు.సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే సైన్స్ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు సివి రామన్ , అబ్దుల్ కలాం లను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.చిత్రలేఖనం, జీకే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాయకపు పరమేష్, ఉపాధ్యాయులు పాపిరెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలి

సూర్యాపేట, ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త):

రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి 65పై జనగామ ఎక్స్ రోడ్డు వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వాహనదారులు, ఆటో డ్రైవర్లు, స్థానికులకు రోడ్డు నియమాలపై సూచనలు చేశారు. ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు "అరైవ్!!అలైవ్ రోడ్డుభద్రత" కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదన్నదే పోలీస్ శాఖ లక్ష్యమన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,



అతివేగం వద్దని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి కోరారు.

## జాగ్రత్తలు, రోడ్డు నియమాలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు

ఫిబ్రవరి 28, ప్రభాత వార్త :

రోడ్డు ప్రమాదాల నివారణ, గమ్యం చేరడం ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర పోలీసుడిజిపి, ప్రారంభించిన 'ఆరవ్ అలైవ్' మహా ఉద్యమం కార్యక్రమం 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో రవి పంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన వివిధ రకాల వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని శనివారం రోజున జిల్లా ఎస్పి నరసింహ ప్రారంభించారు. . డ్రైవర్ వృత్తి చాలా కష్టతరమైన పనిని ఈ వృత్తిని ఎంచుకొని నిర్విరామంగా కష్టపడుతూ డ్రైవర్ల ఆరోగ్యాలను లెక్క చేయడంలేదని ఎస్పి అన్నారు, డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని డ్రైవర్ యొక్క కంటి చూపు బాగా ఉంటే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని తెలిపారు. డ్రైవర్లకు వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అలాంటి వారు కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ్రత్తలు పాటించాలి, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్,




ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు కలిగి ఉండాలి, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా 500 వందలకు పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజనిర్మాణానికి, సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ ప్రసన్న కుమార్, మాజీ శాసనసభ్యులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు దోసపాటి గోపాల్ గారు, లయన్స్ క్లబ్ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, పట్టణ సీఐ వెంకటయ్య, సి ఐ లు రాజశేఖర్, నరసింహారావు, నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, డివిజన్ పరిధి ఎస్ఐ లు, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు సంపత్, సతీష్ కుమార్, కంటి డాక్టర్లు రంజిత్ కుమార్, స్వాతి, గ్లోబల్ హాస్పటల్ యాజమాన్యం క్రాంతి, భిక్షపతి పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు డ్రైవర్లు

## ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

చౌటుప్పల్, ఫిబ్రవరి 28 ప్రభాత వార్త

:ధైర్య, సాహసాలకు మారుపేరైన ఛత్రపతి శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని శనివారం సాయంత్రం ఆయన ఆవిష్కరించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, పరాక్రమం, దేశభక్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. దేశ రక్షణ, సంస్కృతి పరిరక్షణలో శివాజీ చూపిన నాయకత్వ లక్షణాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. మొగల్ లోకి వ్యతిరేకంగా ఛత్రపతి శివాజీ చూపిన తెగువా ధైర్యం, పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. యువత త్యాగస్ఫూర్తి, క్రమశిక్షణతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని రామచందర్ రావు పిలుపు నిచ్చారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బారీ ర్యాలీలో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు. నినాదాలతో గ్రామం మార్మోగింది. కార్యక్రమం పూర్తిగా ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్



రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నరసయ్య గౌడ్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గం కన్వీనర్ దూదల భిక్షంగౌడ్, కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్, ఉప సర్పంచ్ జెల్ల పవన్ కుమార్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్, పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆలే శ్రీలత చిరంజీవి, బుడ్డ సురేష్, పోలేపల్లి లక్ష్మి, పార్టీ మండల ఉపాధ్యక్షులు యాస అశోక్ రెడ్డి, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బజరంగ్ దళ్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి టేకులసోమారం విద్యార్థి ఎంపిక

వలిగొండ ఫిబ్రవరి 28 ప్రభాత వార్త

కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో ఇచ్చే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ ఉపకార వేతనానికి టేకులసోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని దంతూరి హరిణి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఐ.కనకదుర్గ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ నేషనల్ స్కాలర్షిప్ ఎంపిక కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో దంతూరి హరిణి చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి స్కాలర్షిప్ ఎంపికయ్యారుఅని ఈ స్కాలర్షిప్ తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 12,000 ఉపకార వేతనం అందుకుంటారుఅని, జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థినిని ఎంపిక పట్ల గ్రామ సర్పంచ్ పడమటి మమత నరేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చేగూరి పద్మమ్మ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు అని అన్నారు.

## బిన్ తిమ్మాపురం భూ సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

భువనగిరి మండలం బి ఎన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితుల, ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి శనివారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి వివరించారు. సానుకూలంగా



స్పందించిన ఆయన మాట్లాడుతూ బి ఎన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించడం జరిగిందని త్వరలోనే భూ నిర్వాసితులకు సంబంధించిన బడ్జెట్ అందజేస్తామని అన్నట్లు తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ఆర్ఎన్ఆర్ కాలనీ యొక్క సమస్యలు దశలవారీగా పరిష్కరించే దిశగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల పోరం అధ్యక్షులు పాశం శివానంద్. మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచులు, రైతులు పాల్గొని సన్మానించారు.




## సెకండ్ ఇయర్ ఇంగ్లీష్ పరీక్షకు 235 మంది విద్యార్థులు గైర్హాజర్

సూర్యాపేట, ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త):

జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు డిఐఈఓ భాను నాయక్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 7,505 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, అందులో జనరల్ విభాగంలో చెందిన 6,052 మంది, ఒకేషనల్ విభాగంలో 1,453 మంది ఉన్నారు. వీరిలో 7,270 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయగా, 235 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. హాజరు శాతం 96.86గా నమోదైనట్లు పేర్కొన్నారు. పరీక్ష సందర్భంగా ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, అనుచిత సంఘటనలు చోటుచేసుకోలేదని అధికారులు వెల్లడించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సరియైన భోజనం చేయడంతో పాటు తగినంత నిద్ర తీసుకోవాలని, ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. పరీక్షా కేంద్రాలన్నింటిలో శిక్షణ పొందిన పారామెడికల్ సిబ్బందిని నియమించి, అవసరమైన ఔషధాలతో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వీటి పర్యవేక్షణ బాధ్యతలను సంబంధిత వైద్యాధికారులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. అన్నివేళలా అవసరమైన ఆరోగ్య మరియు వైద్య సేవలను అందించడానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవాం

జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 28(ప్రభాత వార్త)



:జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జరిపే ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్దల బాధ్యతలను స్వయంగా చేపట్టి పాఠశాల నిర్వహణలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రిగా జేరుపోతుల తులసి, జిల్లా కలెక్టర్‌గా పాక రుషికేష్ యాదవ్, జడ్పీ చైర్‌పర్సన్‌గా కుంభం జశ్విత, డీఈవోగా గోళ్ళ తరుణ్, ఎంపీడీవోగా వల్లాల లక్ష్మీప్రసన్న, ఎంఈఓగా బొల్లం మనోహర్, హెచ్ఎంగా రేపని వర్షిత పాత్రలు పోషించి కార్యక్రమాన్ని అలరించారు. టీచర్లు, గన్‌మెన్ తదితర విభాగాల్లో కూడా విద్యార్థులు బాధ్యతలు స్వీకరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, హెచ్ఎం విమలకుమారి, టీచర్లు సీహెచ్ వెంకటేశ్వర్లు, జి ఇందిర, జి మంజుల, సీహెచ్ నాగరాజు, వి యాదగిరి, ఆర్ నాగరాజు, బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సివి రామన్ స్ఫూర్తితో విద్యార్థులు రాణించాలి

సూర్యాపేట, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) :

శాస్త్ర, సాంకేతికతలో దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన సీవీ.రామన్ స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనల్లో రాణించి నూతన అంశాలను ఆవిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ ఎల్ ఎస్ స్కాలర్ స్కూల్లో ప్రిన్సిపల్ చికూరి సాయి కృష్ణ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ నివేదిత, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు సైన్స్ అంశాలపై దృష్టి ఉంచి పరిశోధనలో రాణించాలన్నారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, నాయిని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విజయ శ్రీ, కరుణాకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**
స్థానిక శ్రీ గోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో శనివారం సందర్భముగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, కుంకుమార్చనలు, అభిషేకములు, ఆరాధనలు, హారతులు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహనక్రిష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**నేరేడుచర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి కుమార్తె సుష్మపుట్టినరోజు సందర్భంగా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఆల్పాహార పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూక్లబ్ ద్వారా సుమారు 200 మందికి అల్పాహారం పంపిణీ చేశామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్లు చల్లాప్రభాకర్ రెడ్డి, బట్టు మధు, క్లబ్ సభ్యులు కంది బండ శ్రీనివాస్, లాయర్ విశ్వనాథ్, బసవ కోటి, బాల వెంకటేశ్వర్లు, బాలు, గుండ సత్యనారాయణ, సూర్యనారాయణ రెడ్డి, చిలకరాజు శ్రీనివాస్, గంధం సవయ్య, ములగుండ్ల వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని పెంపొందించిన వైజ్ఞానిక ప్రదర్శన

చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**నేరేడుచర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** జాతీయ సైన్స్ డే సందర్భంగా నేరేడుచర్ల లోనిశ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా ప్రదర్శించారు. మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకట్ రెడ్డి , వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి , ఎస్ ఐ రవీందర్ నాయక్, కౌన్సిలర్స్ ఇంజమూరి శ్రీకాంత్ యాదవ లక్ష్మీ లు ప్రారంభించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సైన్స్ ప్రాధాన్యతలను నిత్యజీవితంలో భాగంగా మారుతున్న కాలమాన స్థితులకు అనుకూలంగా జీవనశైలిని మార్పు చేసుకోవాల్సిన స్థితిగతుల గురించి తెలిపారు, విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారం తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు, విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టులు, మోడల్స్ చూపర్లను ఆకట్టుకున్నాయి. ఎలక్ట్రానిక్ మైక్రోస్కోప్ వాల్కెనో వాతావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య కారకాలను తెలియజేసే మోడల్స్ వాటి నివారణ చర్యలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, పాఠశాల ఏ జీ ఎం సుజిత , కోఆర్డినేటర్ ఎ మ్మె న్నార్ , డీన్ విజయ్ కృష్ణ. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా పాలకీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం

**పాలకీడు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



పాలకవీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకుని విద్యార్థులకు వివిధ రకాల ప్రాజెక్టులు తయారుచేసిన మరియు క్విజ్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ,బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస రెడ్డి మరియు స్వప్న లను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎన్నో ఆవిష్కరణలకు కారణమైన సర్ సివి రామన్ గారు భారతదేశ సైన్స్ రంగానికి చేసిన సేవలను కొనియాడారు కాంతి పరావర్తన ఫలితాలను ఆయన కనుగొన్న ఫలితంగా ప్రపంచ సైన్స్ రంగంలో అనేక రకమైన మార్పులు రావడం జరిగిందని అది నేడు ప్రపంచంలోని ఎన్నో ఆవిష్కరణలకు రక్షణ పరికరాలకు వ్యవస్థల తయారీకి ఉపయోగపడిందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకున్నట్లయితే సామాజిక అభివృద్ధి తో పాటు వ్యక్తిగత అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని అదేవిధంగా శాస్త్రీయ దృక్పథం జీవితంలో ముందుకు వెళ్లడానికి ఎంతో అవసరమని శాస్త్ర పరికరాలను శాస్త్రవేత్తలు ఎంతో కృషిచేసి నేడు మనం జీవిస్తున్న ఆధునిక సమాజానికి సంబంధించిన విషయాలను కనుగొన్నటువంటి వారందరినీ కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న శ్రీనివాస్ రెడ్డి ఉపేందర్ సుభాషిని నరేష్ నాగేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించి ప్రపంచం ఈనాడు సాధించిన అభివృద్ధి సైన్స్ తోనే సాధ్యమైందని శాస్త్రవేత్తలని వారి జీవితాలను వెచ్చించి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ మరియు కాంతి పరావర్తన సూత్రాలను కనుగొన్న ఈరోజున జాతీయ సైన్స్ దినోత్సవం గా పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.విద్యార్థులు తమ తయారుచేసిన ప్రాజెక్టులను ఈ సందర్భంగా ప్రదర్శించి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

## టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త:**



టైలర్ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు బాజీవుల్లా కోరారు. కుట్టు మిషన్ పితామహుడు విలియమ్స్ హోవే సంస్మరణార్థం (ఫిబ్రవరి 28) టైలర్స్ డే నిర్వహించి ఈ సందర్భం గా దుస్తుల రూప కల్పనలో తమ కష్టం ప్రతిభతో సమాజానికి సేవలందిస్తు న్న టైలర్లందరికీ జిల్లా టైలర్స్ యూనియన్ బాజీ ఉల్లా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ టైలర్ అందరికీ ఆధునిక యంత్రాలు, శిక్షణ కార్యక్రమాలు, రుణ సౌకర్యాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా హుజూర్ నగర్ పట్టణ కేంద్రం లోని గాంధీ పార్క్ వద్ద శనివారం బాజీ ఉల్లా అధ్యక్షతన జరిగిన టైలర్స్ డే కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని టైలర్స్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిప ల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు తూ టైలర్స్ డే సందర్భంగా వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనాదిగా టైలర్ల సేవలు ఎనలేనివని జీవితంలో ప్రతి ఒకరి వ్యక్తిత్వాన్ని ప్రతి బింబించే దుస్తులను రూపొందించేది టైలర్లేనని ప్రతి కుట్టు వెనుక వారి కష్టం, ఓర్పు, నైపుణ్యము సృజనాత్మ కత దాగి ఉందన్నారు. నిరుపేద టైలర్స్ కుటుంబాలను ప్రభుత్వ పథ కాలైన ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల స్థలాలు, పింఛన్లు రేషన్ కార్డు లు ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బాజీ ఉల్లా పర్వతపు సతీష్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు, కౌన్సిలర్లను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య, మాజీ మున్సిప ల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కోతి సంపత్ రెడ్డి, కోల ఉదయభాను, నాగారపు పాండు, నాయకులు పర్వతపు సతీష్, దేవిడ్, ఎం శ్రీరాములు, సైదులు శ్రీనివాస రావు, జాని, కోటేశ్వరరావు, పీవీ రామారావు, రామకృష్ణ, సోము లు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

## పరిశోధన దృక్పథాన్ని పెంపొందించుకోవాలి




**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త :** విద్యార్థులు ప్రాథమిక విద్య స్థాయి నుంచే పరిశోధన దృక్ప థాన్ని పెంపొందించుకోవాలని మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీ రు మల్లికార్జున రావు, సిఐ చరమందరాజు లు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన సైన్స్ ప్రాజెక్ ల ప్రదర్శనను స్థానిక వార్డు కౌన్సి లర్ దొంతి రెడ్డి పద్మ తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా సీవీ రామన్ చిత్రప టానికి పుష్పాంజలి ఘటించా రు. ఈ సందర్భంగా వారు మాట్లా_డుతూ సైన్స్ జీవితంలో ప్రతి అడుగులో భాగమై ఉందని అన్నారు. విజ్ఞాన శాస్త్రం సమాజ సమస్యలకు పరిష్కారం మార్గాలను చూపగలదని విద్యా ర్థులు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థు ల్లో సృజనాత్మకత ను పెంపొ దించి భవిష్యత్తులో దేశాభివృ ద్ధికి ఉపయోగపడే శాస్త్రవేత్తలు గా ఎదిగేందుకు తోడ్పడతాయని అన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల తమ సృజనాత్మక ను ప్రదర్శిస్తూ పలు ప్రాజెక్టులను రూపొందిం చారు. పర్యావరణ పరిరక్షణ స్మార్ట్ సిటీల నమూనా, సౌరశక్తి వినియోగం, వర్షపు నీటి సంర క్షణ తదితర అంశాలపై రూపొం దించిన నమూనాలు ఆకట్టు కున్నాయి. ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న సూత్రాలను విద్యార్థులు స్పష్టంగా వివరిస్తూ ప్రతిభను చాటారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటర మణారావు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, సులువ చంద్రశేఖ ర్, కోడి ఉపేందర్, డీన్ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**జాయింట్ డైరెక్టర్ బి ధర్మానాయక్**



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం త్వరలో నల్లగొండ కేంద్రంలో ఏర్పాటు చేయనున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ బి.ధర్మా నాయక్ తెలిపారు. హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న దూర విద్య 3 వ సెమిస్టర్ పరీక్ష కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు జరుగుతున్నాయా లేదా అనే అంశాలను ఈ సందర్భంగా పరిశీలించారు. సెంటర్లో మాస్ కాపీయింగ్ కి అవకాశం లేని విధంగా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నందుకు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ రామారావు, కోఆర్డినేటర్ బాలరాజు, జాక్సో సైదా నాయక్ కళాశాల అధ్యాప క సిబ్బందిని అభినందించారు. ఆయన మాట్లాడుతూ యూని వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి ఆధ్వర్యంలో త్వరలో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తం గా అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీ ఉమ్మడి విద్యార్థుల సమ్మేళనం నల్లగొండ ఎన్ జి కళాశాల లో నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నా రు యూనివర్సిటీ దూరవిద్య నభ్యసించి ఎంతో మంది విద్యార్థులు గ్రూపు 1 ,2 తో పాటు టీచర్ ఎస్జి ఉద్యో గాలు సాధించారని అలాంటి పూర్వ విద్యా ర్థులను పూర్వ విద్యార్థు ల సమ్మేళనంలో ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు
.

# ఉపాధి హామీ అమలుపై కమిషనర్ దివ్య సమీక్ష

గ్రామ పంచాయతీ స్థాయిలో ఎక్కువ మందికి ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి

ఇందిరమ్మ గృహనిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో పురోగతిని వేగవంతం చేయాలని పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య  జిల్లాల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో గ్రామ పంచాయతీ స్థాయిలో పనుల పురోగతి, కార్మికుల పాల్గొనడం, లక్ష          ్య సాధనపై సమగ్రంగా చర్చించారు. గ్రామ పంచాయతీలలో 10 మందికి తక్కువ మంది పనివారితో పనులు కొనసాగుతున్న ప్రాంతాలపై కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. అలాంటి గ్రామాల్లో మరింత మంది కార్మికులను పనిలోకి తీసుకురావాలని, పనుల అమలులో వేగం పెంచాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఉపాధి హామీ అదనపు కార్యక్రమ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రగతిలో ఉన్న పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయడం ద్వారా జిల్లాలో ఉపాధి హామీ పథకం లక్ష్యాలను పూర్తిగా సాధించాలని స్పష్టం చేశారు. పనుల అమలులో నిరక్ష          ్యల్లి లేదా ఆలస్యం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని పరోక్షంగా హెచ్చరించారు. ఇక స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు మాట్లాడుతూ, జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ గృహనిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం ఆలస్యం కాకుండా సమన్వయంతో



పని చేయాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ వేతనాలు మరియు మెటీరియల్ చెల్లింపుల లక్ష్యాలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్మికులకు వేతనాలు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఉపాధి హామీ అదనపు కార్యక్రమ అధికారులు పాల్గొని తమ తమ మండలాల పురోగతి వివరాలను కమిషనర్‌కు వివరించారు. ఉపాధి హామీ పథకం అమలులో వేగం పెంచడం, గ్రామీణ కార్మికులకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం, గృహనిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయడం వంటి అంశాలు ఈ సమీక్ష సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చాయి. జిల్లా పరిపాలన యంత్రాంగం పథకాల అమలులో మరింత చురుకుదనం ప్రదర్శించాలని కమిషనర్ స్పష్టం చేశారు..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

జిల్లా మొత్తం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు, శనివారం పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పనులను ఆకస్మిక తనిఖీ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంపికైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం పూర్తి చేయాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇంటి నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని,



లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, వసతిగృహ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగు నీటి కాలువల  పునర్నిర్మణాలను పూర్తి చేయాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

భువనగిరి నియోజకవర్గంలోని  భూనాదిగాని కాలువ, ధర్మారెడ్డి పల్లి, పిల్లయిపల్లి కాలువల పునర్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలనీ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాలువల పునర్నిర్మాణాలకు  కావలిసిన భూసేకరణ పూర్తి చేసి కాలువల వెంబడి ఉన్న విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్ ల ను తొలగించి కాల్వ పనులు పూర్తి చేసి, నూతనంగా నిర్మించాలని సూచించారు. రైతులకు సాగునీరు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోల్లేపల్లి, భీమలింగం, అలీనగర్ కాలువల పునరనిర్మాణం ల కొరకు కావాలిసిన అంచనాలను తయారు చేయాలని నీటిపారుదల, రెవిన్యూ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఎస్ ఈ  రవీందర్, భువనగిరి ఆర్డీవో కృష్ణ రెడ్డి, ఎస్ డి సి (భూసేకరణ) జగన్నాధ రావు, నీటి



పారుదల శాఖ ఈ ఈ లు శైలెందర్, ఖుర్షిద్, డి ఈ, ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్రావు పిలుపునిచ్చారు. శనివారం రాయగిరిలోని లింగబసవ గార్డెన్స్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్ వసతి గృహాల విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రేరణ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన మలుపుగా నిలుస్తాయని, క్రమశిక్షణతో పాటు నిరంతర కృషి చేస్తేనే మంచి ఫలితాలు సాధించగలరని సూచించారు. పరీక్షల సమయంలో ఒక పరీక్షకు మరో పరీక్షకు మధ్య లభించే విరామ సమయాన్ని వృథా చేయకుండా పునశ్చరణకు వినియోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ఒకటికి రెండు సార్లు చదివి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలపై భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రతి పరీక్షకు ముందుగా ముఖ్యాంశాలను పునరాలోచన చేసి సిద్ధమవ్వాలని తెలిపారు.



నూరు శాతం ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావడమే కాకుండా తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఆకాంక్షి          ంచారు. సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సమర్థంగా వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ప్రతీ విద్యార్థి విజయవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి, విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఏబీసీడీవో, ఏఎస్‌డబ్ల్యూఓలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ సంక్షేమ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైన్స్‌ను జీవితంలో భాగం చేసుకోవాలి

**మోత్కూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



స్థానిక సెక్రటేట్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సైన్స్ ప్రతిమలు, ఆవిష్కరణ నమూనాలు ప్రదర్శించడంతో పాటు కళారూపాలు, మ్యాజిక్ షోలను ఆకట్టుకునేలా ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ తానయ్య మాట్లాడుతూ, మానవ ఉన్నతికి సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంపొందించుకోవాలని, ప్రశ్నించే స్వభావం అలవరుచుకోవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం జీవితంలో ప్రతి రంగంలో ఉపయోగపడుతుందని, సైన్స్‌ను కేవలం పాఠ్యాంశంగా కాకుండా దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అమల, సైన్స్ ఉపాధ్యాయులు ఎన్. కృష్ణ, లోతు మేరీ, లక్షీ          ్మ, భవాని, జ్యోతి, నాగలక్షి          ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో స్వచ్ఛంద సేవలో రెడ్ క్రాస్ ముందుండాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



గ్రామీణ ప్రజలకు స్వచ్ఛంద సేవలు అందించడంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్రంలోనే ముందుండాలని నూతన జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి అన్నారు. శనివారం  జిల్లా రెడ్ క్రాస్ బృందం కలెక్టర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ నిర్వహించే స్వచ్ఛంద కార్యక్రమాలలో తమ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో  రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్షీ          ్మనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్ మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సద్ది వెంకటరెడ్డి, జిల్లా డైరెక్టర్లు ,జంపాల అంజయ్య, ఎస్.ఎన్. చారి, డివిజన్ ప్రతినిధులు చంద్రశేఖర్, లావణ్య, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బి సుమచ్ఛగిరి, కార్యాలయ కార్యదర్శి క్రిస్టోఫర్ లు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థుల చేతుల్లో పరిపాలనా

**మోత్కూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త;**

మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులు బోధించడం విశేషంగా ఆకట్టుకుంది. కొంతమంది విద్యార్థులు ముఖ్యమంత్రి, విద్యామంత్రి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల పాత్రలు పోషిస్తూ పరిపాలనా విధానాలను వివరిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో నాయకత్వ  లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్ ప్రమీల, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# చిల్లంచర్ల మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**మునగాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్ల వరలక్ష్మీ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు, శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన చిల్లంచర్ల వరలక్ష్మి అంతిమయాత్రలో పాల్గొన్నారు. తొలుత వరలక్ష్మి పార్ధివ దేహం పై పశ్య పద్మ పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధాలు కొనసాగుతున్న రోజుల్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులకు కార్యకర్తలకు ఆమె తన ఇంటిని భోజనశాలగా మార్చి అందరికీ ఆకలి తీర్చిందని అన్నారు. పార్టీ అవసరాల నిమిత్తం వచ్చిపోయే నాయకులకు కార్యకర్తలకు దారి ఖర్చులకు ఆర్థిక సహకారాన్ని అందిస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం భర్త చిల్లంచర్ల రఘునాథం నడిచిన ఎర్రబాటలో నడుస్తూ పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాలను తమతో సమానంగా చూస్తూ వారందరి



క్షేమం కోసం రేయింబగుళ్లు నిద్రాహారాలు మాని ఉద్యమకాంక్షతో కమ్యూనిస్టు పార్టీకి సేవ చేసిందన్నారు, ఎర్రజెండా అన్న ప్రజా ఉద్యమాలు అన్న ఆమెకు ఎంతో మక్కువ అని, తమ కుటుంబ సభ్యుల్ని కూడా కమ్యూనిస్టు భావాజాలంతో పెంచి పోషించి తమ పార్టీ అవసరాల కోసం తమ కుమారులను పార్టీ కార్యకర్తలుగా మార్చిన దిశాలి వరలక్ష్మి అని ఆమె త్యాగాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు, చిల్లంచర్ల రఘునాథం వరలక్ష్మమ్మ దంపతుల ఆశయాల సాధన కోసం వారు నమ్మిన సిద్ధాంతం కోసం తమ పార్టీ నాయకత్వం కట్టుబడి పని చేస్తుందని అదే తాము ఆమెకు అందించే నిజమైన నివాళి అని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ ,గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, ధనుంజయ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, మేకల శ్రీనివాస్, కంబాల శ్రీను, నంద్యాల రామిరెడ్డి, దేవారం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డి, పైడిమరి వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు, గరినే కోటేశ్వరరావు, కొప్పుల జైపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, సత్తిబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకులు మామిడి చిన్న రాములు, సిహెచ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**తుర్కపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా పాత్రలను పోషించి అందర్నీ ఆకట్టుకున్నారు. ఎమ్మెల్యేగా గుంటి అలేఖ్య, విద్యాశాఖ మంత్రిగా తాటికొండ అశ్వితా, కలెక్టర్గా పరుచూరి జ్యోతి, జిల్లా విద్యాశాఖ అధికారిగా తుండుం మేనక, ప్రధానోపాధ్యాయులుగా తాటికొండ వైష్ణవి, ఏపిపిసి చైర్మన్గా మాలోతు గీత, జెడ్పిటిసి గా భూక్య సావిత్రి, ఉపాధ్యాయులుగా దీక్ష, సాక్షిత, అశ్విని, రేణుక ,గౌతమి, హరిత ,హారిక ,భువన శ్రీ, దుర్గాప్రసాద్ రామ్ చరణ్, ఇందు, హెన్నా, కళ్యాణి హాసిని పాత్రలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి, బిక్షమయ్య,సతీష్ కుమార్ ,విశ్వేశ్వరరావు, సుజాత, హరిత, మధుకర్, అంబాజీ, వెంకటలక్ష్మి, గోవింద్, చంద్రమోళి పాల్గొన్నారు

## ఉపాధ్యాయ వేతనాలపై ఇచ్చిన రిపోర్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**తుర్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

తెలంగాణ విద్యా కమిషన్ ఉపాధ్యాయ వేతనాలపై ఇచ్చిన రిపోర్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పి ఆర్ టి యు టిఎస్ మండల అధ్యక్షుడు భాషెట్టి విష్ణు, ప్రధాన కార్యదర్శి సంకేపల్లి సంపత్ రెడ్డి లు అన్నారు.శనివారం వారు మాట్లాడుతూ విద్యా కమిషన్ ఇటీవల ముఖ్యమంత్రికి సమర్పించిన రిపోర్టులో ఉపాధ్యాయ వేతనాలపై స్పందించడం అత్యంత విచారించదగ్గ అంశమని కమిషన్ తన పరిధిలో లేని అంశం పట్ల స్పందించడం ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాల ఆధారంగా పే రివిజన్ కమీషన్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల జీతభత్యాలపై తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తాయని వారి రిపోర్టు ఆధారంగా వేతన అంశంపై ప్రభుత్వం తమ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. సమాజం ఉపాధ్యాయులను చిన్నచూపు చూసేలా కమిషన్ వ్యవహరించడం సరికాదన్నారు. ఉపాధ్యాయ వృత్తి వ్యక్తిత్వాన్ని భవిష్యత్తును నిర్మిస్తుందని అందుకే వారి జీతభత్యాలు కేవలం వేతనం కాదు అది వారి సేవకు సమాజం చెల్లించే గౌరవమని దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబుల్ కలాం అన్న మాటలను గుర్తు చేస్తున్నట్టు తెలిపారు. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో, ప్రపంచాల్లో చాలా దేశాల్లో ,తెలంగాణ టీచర్ల కంటే అధికంగా జీతాలు అందుతున్నాయని ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతీసే ప్రయత్నం మానుకోవాలని అన్నారు.

## అంగన్వాడి టీచర్లు సేవాభావంతో పనిచేయాలి



**అనంతగిరి ఫిబ్రవరి 28 ప్రభాత వార్త:**

అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన సరకులను సక్రమంగా అందజేయాలని మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిని ఆదేశించారు.శనివారం మండల పరిధిలోని కిష్టపురం గ్రామ పంచాయితీలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకు సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. అంగనవాడీ కేంద్రాల్లో పిల్లలకు అర్థమయ్యే రీతిలో మంచి విద్యను అందించాలన్నారు.ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాలలోపు పిల్లలకు ఎఫ్ఆర్ఎస్ ద్వారా సరుకులు ఇచ్చి ఫేస్ క్యాచర్ చేయాలని అన్నారు.మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు పీపీ1,పీపీ2 పుస్తకాలు ఉపయోగించాలన్నారు.అంగన్వాడీ టీచర్లు అంతా సేవాభావంతో పనిచేయాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,ఈ విషయంలో కార్యకర్తలు ప్రధాన పాత్ర వహించాలని సూచించారు.అంగనవాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా ఉండాలని ఆదేశించారు.

## ప్రపంచ కవుల సభలో కోదాడ కు దక్కిన గౌరవం

**... కోదాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**



అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం ప్రపంచ తెలుగు కవుల మహాసభలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కవి సమ్మేళనంలో కోదాడ కు చెందిన యువ కవి, ఎన్నారై రేడియో వ్యాఖ్యాత రవికుమార్ రాసిన కవిత ఉత్తమ కవితగా ఎంపికై పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా పొట్లూరి హరికృష్ణ మాట్లాడుతూ నవ ధూర్జటి బిరుదాంకితుడైన రవికుమార్ మాతృభాషపై ఉన్న మక్కువతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సాహిత్యాన్ని సృష్టిస్తున్నారని కొనియాడారు. తెలుగు భాషా వికాసానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి..

**... కోదాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**



విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు పరిశోధన రంగాల్లో రాణించి శాస్త్రవేత్తల ఆశయాలను సాధించాలన్నారు.సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేసి విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సలీం షరీఫ్ చైర్ పర్సన్ కు పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్వావమ్మ సైదీ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిట్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన....



**.. కోదాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా శనివారం బీటెక్ ఈఈఈ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సీలేరు పవర్ ప్లాంట్ ని సందర్శించడం జరిగింది. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో సీలేరు విద్యుత్ సంస్థ సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్స్ జాఫర్ , రాజేష్ ఫోర్మెన్ రాము లు విద్యార్థినులకు విద్యుత్ ఉత్పత్తి, ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ విజిట్ లో కళాశాల అధ్యాపకులు రామకృష్ణ,నాగన్న మోనిక, విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు,విభాగాధిపతి డాక్టర్ శివాజీ పాల్గొన్నారు.

## ఎంఈఓ ను సన్మానించిన ఉపాధ్యాయులు



**నడిగూడెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన వనం సత్యనారాయణ ను ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సామినేని శ్రీనివాస్ రావు, బానోతు నాగేశ్వరరావు, నర్సి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మీ రాజుద్దీన్, మధు, కోటిలింగం, నాగేశ్వరరావు, నాగరాజు, గురుస్వామి, రామారావు, అంజన్ పాల్గొన్నారు.

## చంద్ర గ్రహణం సందర్బంగా యాదగిరిగుట్ట ఆలయం మూసివే త

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం చంద్ర గ్రహణం సందర్భంగా ఈ నెల 3వ తేది మంగళ వారం ముసివేయనున్నట్లు ఆలయం ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు తెలిపారు. ఈ నెల 3వ తేది మంగళ వారం ఉదయం ఆలయం ను యధావిధిగా తెరిచి నిత్య కైంకర్యాలు ముగించుకొని ఉదయం 9 గంటలకు స్వామివారి గర్భాలయాన్ని మూసివేసి తిరిగి 4వ తేదీ ఉదయం యధావిధిగా ఆలయాన్ని సంప్రోక్షణ చేసి సుప్రభాత సేవతో ఆలయాన్ని చేస్తామని ఆయన తెలిపారు. భక్తులంతా కూడా ఉదయం 11 గంటలకు భోజన కార్యక్రమాలను ముగించుకొని స్వామివారి ధ్యానము జపము హోమాది కార్యక్రమాలు గ్రహణ సమయంలో ఆచరిస్తే అనేకమైన శుభ ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు



**మోటకొండూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

మండలంలోని మాటూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ బాధ్యతలను నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎ ఎ పి సి చైర్మన్ సూదగాని బబితా సత్య నారాయణ అధికారులు గా, ఉపాధ్యా యులు గా బాధ్యతలు నిర్వయించినా విద్యార్థులందరికి ఎగ్జామ్ ప్యాడ్ లను బహుమతు లుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బబితా మాట్లాడుతూ విద్యార్థులం దరు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని కష్టపడి చదివి ఆ లక్ష్యాన్ని చేరుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పట్ల రమేష్, ఉపాధ్యాయులు యం. నీలిమ, స్వాతి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**తుర్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం సి.వి.రామన్ జయంతి పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు చేసిన పలు ప్రాజెక్టులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తిలకించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, శైలజ రామ లీల, రాజేశ్వరి, కల్పన ,శిరీష, స్వీటీ రెడ్డి ,కవిత, నవనీత, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రధానోపాధ్యాయురాలిపై జిల్లా విద్యాధికారులకు ఫిర్యాదు

**చింతపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలిపై అదే పాఠశాలకు చెంది ఉపాధ్యాయుడు కె.జగ్రామ్ శనివారం జిల్లా,మండల విద్యాధికార్లకు పిర్యాదు చేశారు. తననుప్రధానోపాధ్యాయురాలు మనసికంగా వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పాఠశాల సిబ్బందిని సైతం వివిధ సందర్భాల్లో ఉపాధ్యాయుడు జగ్రామ్‌పై విషంచిమ్మింట్లు మాట్లాడేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా ఉపాధ్యాయులకంటే మీరే రౌడీలా ప్రవర్తిస్తున్నారంటూ పలుమార్లు సూటిపోటి మాటలతో వేధించెదని ఉపాధ్యాయుడు చెప్పుకొచ్చాడు. నిత్యం తనమిదనే ఫోకస్ పెడుతూ ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిపారు. ఎప్పుడన్నా అత్యవసర సమయంలో సెలవు కోసం దరఖాస్తు పెట్టుకున్న సెలవు ఇచ్చేది కాదని అన్నారు. అయితే ఉపాధ్యాయుడు జగ్రామ్ చిరకాల మిత్రుడైన సంజీవ కుమార్ పదవి విరమణ కార్యక్రమానికి వెళ్ళడానికి సెలవు ఇవ్వాలని దరఖాస్తు చేసుకోగా మిగతా ఉపాధ్యాయులకన్న సెలవు మంజూరు చేస్తాగాని మీకు మాత్రం ఇవ్వనని వివిధ అభ్యంతంకరమైన పదజాలం వాడి ఇబ్బందులు పెట్టేవారని తెలిపారు. తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ప్రధానోపాధ్యాయురాలిపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పిర్యాదులో కోరారు. అదేవిదంగా పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం జరుగుతుండగా విద్యార్థుల చేత గోడలకు నీరు పోయిస్తున్నారని విద్యార్థుల చేత పని ఎందుకు చేయిస్తున్నారని అడుగగా తనపై దుర్భాలాడి ఈవిదంగా ఇబ్బందులకు గురించేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## జాలలో సీసీ కెమెరాల ఏర్పాటు

**రాజాపేట, ఫిబ్రవరి 28 : ప్రభాతవా**

మ్తండలంలోని జాలాలో శనివారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ీ కెమెరాల ఏర్పాటు దాతలు నరసారెడ్డి మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డిలను సర్పంచ్ గంధ మల్ల నవనీత, ఉప సర్పంచ్ కొల్లూరు లావణ్య కరుణాకర్, వార్డు సభ్యులు బత్తుల బాలయ్య కొండ ముత్తం రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి సత్తిరెడ్డి, గుంటి భీష్మారెడ్డి, మల్లయ్య తదితరులున్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**మోటకొండూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో, మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సీవీ రామన్ చిత్ర పటానికి పూల మాల వేసి జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాలను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురామ్ రెడ్డి, ప్రారంభించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కలకోట రాజగోపాల్ ముఖ్య అతిథిగా మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ పాల్గొని విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాల ప్రధర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి,సైన్స్ తో ఎంతో పరిజ్ఞానాన్ని సాధించి శాస్త్ర సాంకేతిక విషయాలు తెలుసు కుంటారని విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికి తీసేందుకు సైన్స్ ప్రదర్శనలు ఉయోగ పడుతాయానని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి సురపంగ శివలింగం పాఠశాలకు సైన్స్ కిట్లు అందజేశారు. విద్యార్థులు తయారు చేసిన పుటాకార దర్పణాలు, కాంతి వక్రీభవనము ,న్యూటన్ మూడవ గమన నియమము, రక్తం గ్రూపులు,వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్ మొదలైనవి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆచంట భాగ్యశ్రీ,, రాజశేఖర్ రెడ్డి, సుధారాణి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, విశ్వరూపం, శ్రవణ్ కుమార్, మల్లేశం ,రమేష్, శ్రీలత, రేణుక , పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు జయం.... జయం.

**రాజాపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవా**



రాజాపేట మండలం రేణిగుంట గ్రామ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. శుక్రవారం రాత్రి బ్రహ్మోత్సవాలకు జయం జయం అంటూ ముగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు పండిత సత్కారం చేసి ఆశీర్వాదం పొందారు. వైదిక కార్యక్రమ నిర్వాహకులు యజ్ఞాచార్య శ్రీ పాంచరాత్ర ఆగమ పండితులు వైదిక రత్న ప్రవచన శిరోమణి కళ్యాణ చక్రవర్తి ఈ యాగ్నిక విభూషణ్ మంగళగిరి నవీన్ ఆచార్యులు అర్చక బృందం ఆరు రోజులపాటు జరిగిన బ్రహ్మోత్సవాలను సాంప్రదాయ బద్ధంగా శాస్త్ర ప్రకారం ఘనంగా నిర్వహించారు. పాల్గొన్న వేలాది మంది భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మరింత రెట్టింపు ఉత్సాహంతో మూడవ వార్షిక బ్రహ్మోత్సవాలను అద్భుతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు చెప్పారు. ప్రజల సంక్షేమం లోక కళ్యాణార్ధం బ్రహ్మోత్సవాలను నిర్వహించినట్లు ట్రస్టు సభ్యులు చెప్పారు. ఫిబ్రవరి 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమాల విజయవంతంలో భాగస్వాములైన దాతలు భక్తులకు ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించి రాజపేట మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఆలయ ట్రస్టు సభ్యులకు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్ట్ సభ్యులు ఉప్పల రమేష్, మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు, శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు నంగునూరు రాజు లు చేనేత శాలువాలతో ట్రస్టు సభ్యులను కుటుంబ సభ్యులను సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఆలయ నిర్వాహకులు వారిని శ్రీ స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు వట్టం రాఘవేందర్ గుప్త , కూర బద్రీనాథ్ గుప్త, సూది రెడ్డి నాగిరెడ్డి, సమ్మెట శ్రీనివాస రావు, ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పారుపల్లి ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**రాజాపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

రాజపేట మండలంలో పారుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు అధికారులుగా రాజకీయ నాయకులుగా వ్యవహారించారు. ముఖ్యమంత్రిగా మహావీర్ చంద్ర, విద్యాశాఖ మంత్రిగా గిరెడ్డి స్నేహ, ఎమ్మెల్యేగా వైష్ణవి, అడిషనల్ కలెక్టర్లుగా అజయ్ శ్రావిక నందిని, ఎంపీగా రుచిత, డీఈవోగా అనూష, ఎంఈఓ గా భాను, శ్రీ ఎంపీడీవో గా అవంతిక, సర్పంచిగా సాయికిరణ్, ఎమ్మార్వో భావన, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా భవ్య మిగిలిన వారిలో కొంతమంది ఉపాధ్యాయులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్ మాట్లాడుతూ బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులైన కృపా ప్రచారిని, రాంప్రసాద్, రవళి, నర్మద, రజిని లు పాల్గొన్నారు.

## విజ్ఞాన విహారయాత్రలో విద్యార్థులు

**రాజాపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలోని కొండ్రెడ్డి చెరువు, కుర్రారం పారుపల్లి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహారయాత్రకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వరంగల్ లోని వేయి స్తంభాల, భద్రకాళి, మేడారం సమ్మక్క సారక్క, రామప్ప ఆలయాలతో పాటు లక్కవరం అందాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేందర్, ప్రజ్ఞ నరసింహులు, శ్రావణి ఉన్నారు.

## మాంటిసోరి హై స్కూల్ లో విజ్ఞాన దినోత్సవం

**రాజాపేట, ఫిబ్రవరి 28: ప్రభాతవార్త**



రాజాపేట మొంటెస్సోరి హై స్కూల్ లో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సి.వి. రామన్ సేవలను స్మరించారు. విద్యార్థులు ప్రత్యేక సభలో పాల్గొని శాస్త్ర ప్రదర్శనలో సృజనాత్మక నమూనాలు, చిన్న ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణ భావనను పెంపొందించింది. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ శాస్త్రీయ ఆలోచన అవసరాన్ని తెలియజేశారు. కార్యక్రమం అందరి అభినందనలతో ముగిసింది.

## రెయిన్బో పాఠశాలలో సైన్స్ ఫెయిర్ దినోత్సవ వేడుకలు....

**చింతపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాల్ పట్టణ కేంద్రంలోని రెయిన్బో పాఠశాలలో శనివారం నోబెల్ బహుమతిగ్రహీత సర్ సీవీ రామన్ జయంతిని పురస్కరించుకొని సైన్స్ ఫెయిర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన అనేక రకాల వర్కింగ్ మోడల్ లను,ప్రాజెక్టులు పలువురిని ఆకర్శించాయి. కుర్మేడు మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్ కుమారులు 4వ తరగతి చదువుతున్న కుంభం చేతన్ ఆదిర్య,1వతరగతి చదువుతున్న కుంభం లలిత్ ఆదిత్య ప్రాజెక్టు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రెండు పాఠశాల డైరెక్టర్ ఖాజా మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న మానసిక ఆలోచనలను వెలుగులోకి తీసుకురావడానికి సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న విజ్ఞానాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో మేలుచేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ వీరేశం,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ ఉద్యోగుల తన్నులాట.

**కార్యాలయంలోనే కొట్టుకున్న ఉద్యోగులు...**

**.. ఉద్యోగ సంఘ నాయకులకు ఫిర్యాదు....**

**కోదాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

కోదాడ మార్కెట్ కమిటీ ఆఫీసులో ఉద్యోగుల మధ్య విబేధాలు రచ్చకెక్కాయి. శుక్రవారం ఇద్దరు ఉద్యోగులు ఆఫీసులోనే కొట్టుకోవడం సంచలనంగా మారింది. మిగిలిన ఉద్యోగులు ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకొని తమ ఉద్యోగ సంఘ నాయకుడికి ఫిర్యాదు చేశారు. దీనితో ఆయన శనివారం కోదాడ కు చేరుకొని చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ సెక్రటరీ సమక్షంలో ఇరు వర్గాలకు రాజీ కుదుర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గొడవకు నేపథ్యం.... కోదాడ మార్కెట్ కమిటీ కు గత ఆగస్టు లో నూతన సెక్రెటరీ వచ్చారు. వచ్చి రాగానే ఆయన ఉద్యోగస్తులను తన కంట్రోల్ లో పెట్టుకునేందుకు ప్రయత్నించారు. ఇందుకోసం అప్పటి వరకు ఆఫీసులో కీలకంగా ఉన్న కొందరి సెక్షన్లు మార్చడం తో పాటు కొందరితో సన్నిహితం గా ఉండడంతో ఉద్యోగుల మధ్య విభేదాలు తలెత్తాయి. తనకు నచ్చని వారికి వారి ఆరోగ్య కారణాలతో సంబంధం లేకుండా కఠినమైన విధులు కేటాయించడం, తనకు ఇష్టమైన వారికి ఆఫీసు సంబంధిన డ్యూటీ లు వేశారు. ఈ క్రమంలో ఒత్తిడిని తట్టుకోలేక ఒక ఉద్యోగి ఆత్మహత్య ప్రయత్నం చేయడం, కుటుంబ సభ్యులు ఆపడంతో రాజీ పడి విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాక సెక్రెటరీ ఇటీవల ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగితో సన్నిహితంగా ఉంటున్నాడని ఆడియో టేపులు బయటపడ్డాయి. ఈ విషయంలో ఒక జూనియర్ మార్కెట్ సూపర్వైజర్ తనపై దుష్ప్రచారం చేస్తున్నాడని సూపర్వైజర్ శుక్రవారం సూర్యాపేట నుండి తన మనుషులతో వచ్చి వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే ఇరు వర్గాలు ఆఫీసులోనే పరస్పరం దాడులు చేసుకున్నారు. చివరకు మిగిలిన ఉద్యోగులు వారికి సర్దిచెప్పి తమ ఉద్యోగ సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. రాజీ కి యత్నం..... ఈ నేపథ్యంలో ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకుడు శనివారం కోదాడ కు చేరుకొని చైర్ పర్సన్, సెక్రటరీ తో కలసి రాజీ చర్చలు చేపట్టారు. కాగా మార్కెట్ కమిటీ సెక్రటరీ నియంతృత్వ వైఖరి కారణంగా ఈ ఘటన చోటు చేసుకుందని కొందరు ఉద్యోగులు వ్యాఖ్యానించడం గమనార్హం.

## అంగన్వాడిల్లో ఆరోగ్య లక్ష్మి కమిటీలు ఏర్పాటు



**అనంతగిరి ఫిబ్రవరి 28 ప్రభాత వార్త:**

అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని తెలిపారు. మండల పరిధిలోని కిస్టాపురం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో ఆధ్వర్యంలో సర్పంచ్ కతం జ్ఞానేందర్ రెడ్డి పర్యవేక్షణ కమిటీ ఎన్నుకున్నారు. కమిటీలో సర్పంచ్, ఉప సర్పంచ్ అధ్యక్షులుగా, అంగన్వాడీ టీచర్ కన్వీనర్ గా, గర్భిణీ స్త్రీలు, తల్లులు, ప్రభుత్వ టీచర్, విశ్రాంత ఉపాధ్యాయులు, వీవోలను సభ్యులుగా ఎంపికచేశామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్ఞానేందర్ రెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని లు మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేలా కమిటీ పర్యవేక్షణ చేయాలని తెలిపారు, చిన్నారులకు గర్భిణీలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషక పదార్థాలను అందించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కమిటీ ఐసిడీఎస్ నుంచి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే పౌష్టికాహారం నాణ్యత పరిశీలించి సక్రమంగా లబ్ధిదారులకు అందే విధంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకన్న, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి టీచర్ సుగుణ, ఏఎన్ఎం శాంతకుమారి, ప్రభుత్వ ఉపాధ్యాయులు బొంకూరి చంద్రశేఖర్, చెట్టు అశోక్, ఆశాలు బాలింతలు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క స్వైరవిహారం..

**8 మంది పై దాడి, తీవ్ర గాయాలు**

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

ఓ పిచ్చి కుక్క శనివారం సైర్వ విహారం చేసి 8 మందిని గాయపరిచింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముజ్జుగూడెం గ్రామం లో శనివారం పిచ్చి కుక్క సైర్వ విహారం చేయటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామంలో రహదారి వెంట ఉన్న బీ.వెంకటేశ్వర్లు (65), అక్బర్ (16), బుర్రయ్య (65), ఆక్షయకుమార్ (19), జాహిద్ (9). ఎస్.కె.రెహాన్(12), వీరయ్య (70) లపై దాడి చేసి విచక్షణారహితంగా ఖిగాయపరిచింది. రోడ్ల వెంట వెళ్లే వారి పై పిచ్చి కుక్క దాడి చేసేందుకు దూసుకొస్తుండటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామస్తులు వెంటపడటంతో ఆచార్లగూడెం వైపు పరుగులు తీసింది. అదే సమయంలో ఆచార్లగూడెంకు చెందిన యాదయ్య (45) వాకింగ్ కు వస్తుండటంతో వెంటపడి తీవ్రంగా గాయపరిచింది. స్థానిక యువత పిచ్చి కుక్క వెంట పడి హతమార్చటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. బాధితులను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. కాగా వీరయ్య అనే వ్యక్తి కి తీవ్ర గాయాలు కావటంతో ప్రథమ చికిత్స చేయించి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనుదీఫ్ దురిశెట్టి జిల్లా అధికారులను అప్రమతం చేశారు. వెంటనే జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి లు బాధితులను పరామర్శించారు. బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ఇంజక్షన్లు, మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం, ముజ్జుగూడెం గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. కుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధి కుక్కలను



పట్టించి సుదూర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు అప్రమతంగా ఉండాలని ఆదేశించారు. పంచాయతీ సర్పంచ్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, వైద్యాధికారి డాక్టర్.మంగళ, ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, కొలికపొంగు ఉప్పలమ్మ, బొడ్డు వసంత, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వల్లాపురంలో దొంగతనం

**నడిగూడెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

:మండలంలోని వల్లాపురం గ్రామంలో శనివారం చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై అజయ్ కుమార్ కథనం ప్రకారం సంఘటన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పందిరి అన సూర్యమ్మ ఇంట్లో ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి వృద్ధురాలిని బెదిరించి మెడలో ఉన్న నల్లపూసల గొలుసు, చెవి దిద్దులు గుంజుకొని పారిపోయాడు. నల్లపూసల గొలుసు సుమారు 10 గ్రాములు, చెవి దిద్దులు సుమారు పావుతులం ఉంటుంది. దిద్దులు గుంజేటప్పుడు వృద్ధురాలు చెవికి గాయమైనట్లు ఎస్సై తెలిపారు. అన సూర్యమ్మ కూతురు పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చట్టాలు మన రక్షణ కవచాలు

**కొడకండ్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేసుకున్న చట్టాలు భారత ప్రజలందరికీ రక్షణ కవచాలు అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో ా ఎస్సీలకు చట్టాలపై అవగాహన సదస్సులో ఆమె రెవెన్యూ అధికారులతో కలిసి పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రతీపౌరుడికి సమాన హక్కులు ఇచ్చిందన్నారు. గ్రామంలో ఎలాంటి వివక్ష లేకుండా ప్రజాపాలన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కించపరిచే విధంగా ఎవరు ప్రవర్తించినా పోలీసులకు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలన్నారు. మనగ్రామం వివక్షలేని, సమానత్వంతో కూడిన గ్రామంగా అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ఇదిసాధ్యం అన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**కొడకండ్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

కొడకండ్ల మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు అనేక రకరకాలైన యంత్రాలను స్వంతంగా తయారుచేసి ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులుగా మనం కూడా చిన్న చిన్న ప్రయోగాలు చేసి కొత్త విషయాలు నేర్చుకోవాలని, భవిష్యత్తులో మనలో నుండే గొప్ప శాస్త్రవేత్తలు పుట్టాలని చివరిగా, విజ్ఞానాన్ని ప్రేమిద్దాం, శాస్త్రవేత్తలను గౌరవిద్దాం, కొత్త ఆవిష్కరణల కోసం కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమేష్, వేణు, కవిత, వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆస్పత్రులపై దాడులను అరికట్టాలి

**- డీసీపీకి వినతిపత్రం**

**అందచేసిన ఐఎంఏ సభ్యులు**

**జనగామ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**



ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్యులు, వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని కోరుతూ శనివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనగామ శాఖ సభ్యులు జనగామ వెస్ట్ జోన్ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల బండ్లగూడ జాగీర్, రాజేంద్రనగర్‌లోని క్రేయాన్స్ హాస్పిటల్, ట్విన్ సిటీస్లోనీ బటర్ఫ్లై హాస్పిటల్లో చోటుచేసుకున్న దాడులు వైద్యులలో భయాందోళనలు సృష్టించాయని, ప్రజలకు నిరంతర వైద్యసేవలు అందించడంలో అంతరాయం కలిగిస్తున్నాయని ఐఎంఏ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దాడులు వైద్యుల ప్రాణాలకు ముప్పు కలిగించడమే కాకుండా అత్యవసర వైద్యసేవలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ నాయకులు మాట్లాడుతూ వైద్యులపై, వైద్య సిబ్బందిపై, వైద్య సంస్థలపై దాడుల విషయంలో తెలంగాణ మెడికల్ సర్వీస్ పర్సనల్ అండ్ మెడికల్ సర్వీస్ ఇన్స్టిట్యూషన్స్ చట్టం ప్రకారం వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, దాడులకు పాల్పడిన నిందితులపై చట్టప్రకారం 3నుండి 7సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించేలా కఠినచర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ హామీ ఇవ్వాలని కోరారు. సమాజహితం దృష్ట్యా వైద్యులకు భద్రత కల్పించడం అత్యవసరమని, ప్రజలకు నిరాటంకంగా వైద్యసేవలు అందేలా చట్టపరమైన రక్షణను అమలు చేయాలని ఐఎంఏ ప్రతినిధులు డీసీపీని కోరారు. కార్యక్రమంలో ఐఎంఏ జనగామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ జె.బాలాజీ, కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్, మాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.లవకుమార్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్ విఘ్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

దేవరకొండ, ఫిబ్రవరి 28,ప్రభాత వార్త :



దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగినాయి. పట్టణంలో ఉన్నటువంటి కొంతమంది టైలర్స్ ని శాలువాతో సత్కరించి అభినందించారు. టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం టైలర్స్ను ఆదుకోవాలని సబ్సిడీతో కూడుకున్నటువంటి రుణాలు ప్రోత్సహిస్తూ టైలర్స్ వృత్తిని ముందుకు తీసుకెళ్లాలని, అదేవిధంగా కుట్టు మిషన్స్ పరికరాలు ప్రభుత్వం సబ్సిడీలో అందజేయాలనీ,ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లేనివారికి దయచేసి కొత్త ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు,పున్న వెంకటేష్, గడ్డం బిక్షమయ్య, కడారి బలరాం,పాత్లావత్ లక్ష్మణ్ నాయక్,టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా పార్కును సందర్శించిన 1వ వార్డు కౌన్సిలర్ గుండాల పద్మ

దేవరకొండ,ఫిబ్రవరి 28,ప్రభాత వార్త :



దేవరకొండ మునిసిపాటి 1వ వార్డులో గత రెండు సంవత్సరాల క్రితం రూ.5 కోట్లతో ఏర్పాటుచేసిన ఖిల్లా పార్కులో అడ్డగోలుగా పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలు పెరిగిన పట్టించుకునే వారే లేరని 1వ వార్డ్ కౌన్సిలర్ గుండాల పద్మ మండిపడ్డారు. శనివారం ఆమె ఖిల్లా పార్కును సందర్శించి పార్కును ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు కనీస సౌకర్యాలకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ , ఏఈకి, పార్క్ సౌకర్యాలపై వివరించడం జరిగిందని ఈ సందర్భంగా కౌన్సిలర్ తెలిపారు. ఆమె వెంట బిజెపి నాయకులు గుండాల అంజయ్య,సహదేవ్, చంద్రశేఖర్ ,బిక్కు ,హరి ,శేఖర్, శ్యామ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ ఎంపీపీ

నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 28



మూడు రోజుల క్రితం నార్కట్పల్లి చౌరస్తా వద్ద అదుపుతప్పిన లారీ దుకాణాలపై దూసుకు వెళ్లిన ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన మేడి కృష్ణ మృతి పట్ల మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు శనివారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసి వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే కృష్ణప్రాణాలు కోల్పోవడం బాధాకరమని వారి కుటుంబాన్ని ఈ సంఘటనను ఎదుర్కొనే మానసిక శక్తిని భగవంతుడి ప్రసాదించాలని కోరుకున్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ దొండ రమేష్, గుండె రవి,ఆల్దాస్ మహేష్ తదితరులు ఉన్నారు.

## డిండి మండల సమగ్ర అభివృద్ధికి కృషి

**డిండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త,** డిండి మండల సమగ్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ వెల్లడించారు. మేరకు శనివారం మండల వ్యాప్తంగా వివిధ అభివృద్ధి కార్య క్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల బలోపేతానికి మహిళా సమాఖ్య భవనాలు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ.పది లక్షల నిధులతో గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే విధంగా పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిండి మండలం లోని ఎర్రగుంట పల్లి, వావిల్ కోల్ రహమంతాపూర్, కందు కూరు, సింగ రాజుపల్లి, తవక్లాపూర్ గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న గ్రామ మహిళా సమాఖ్య కార్యాలయ భావన నిర్మాణ పనులకు సంబంధిత అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కందుకూరు స్కూల్ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేసిన అనంతరం సీసీ రోడ్డును ప్రారంభించారు. అదే విధంగా సింగరాజు పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి, గ్రామస్తులు అందరూ



సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారు. శత్రు తండాలో 5.00 లక్షల రూపాయలతో నూతనం గా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు. తవక్లాపూర్ గ్రామం నుండి వీరబోయిన పల్లి పై జంక్షన్ వరకు 22 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చెర్కుపల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడపాల పర్వత్ రెడ్డి గారి ద్వాదశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, పర్వత్ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, సర్పంచులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, పేరువాల జంగారెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీది సాయి, ఎంపీడీవో ఎస్వీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయేతర ఇంధన వనరులపై, భూతాపాల పర్యవసానాలపై పరిశోధనలు జరగాలి

ఎం జి యు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో వక్తలు.



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 28** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర ఆచార్యులు వెంకటరామిరెడ్డి మరియు కాకతీయ విశ్వ విద్యాలయ వృక్ష శాస్త్ర అధ్యాపకులు ఆచార్య రామ్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆచార్య వెంకట రామ్ రెడ్డి మాట్లాడుతూ నానాటికి ఇంధనం వనరులపై ఒత్తిడి పెరుగుతున్న దృష్ట్యా , కాలుష్య కారకాలుగా ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణం పై తీవ్ర ప్రభావం చూపిస్తున్న దృష్ట్యా పరిశోధనలు ఇకపై సాంప్రదాయేతర వనరులపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. సౌర విద్యుత్, వాయు ద్వారా విద్యుత్, హైడ్రోజన్ ఆధారిత ఇంధన వనరులు, వ్యర్థాల ఆధారంగా ఇంధనాల ఉత్పత్తి వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. భవిష్యత్ తరాలకు భరోసాగా ఇంధన వనరులు సహజ వనరుల వాడకం అవసరమని సూచించారు.అనంతరం ఆచార్య రామ్ రెడ్డి భూతాపం దాని పర్యవ సానాలు విద్యార్థులకు వివరించారు. భూతాపం వల్ల ప్రజా ఆరోగ్యం వ్యవసాయం పర్యావరణ అసామతుల్యానికి కారణభూతం అని అన్నారు. భూతాపం వల్ల హిమానాదాలు కరిగి వాతావరణంలో జరిగే అనేక మార్పుల వల్ల ప్రజా జీవితం అస్తవ్యస్తమవుతుందన్న సత్యాన్ని గ్రహించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరు విధిగా బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఎలక్యూషన్, వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్, రసాయనాల పరిశోధన లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎం జి యు రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి చేతులమీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో అనేక సంక్లిష్టతలకు అభివృద్ధికి సైన్స్ ఎంతగానో దోహద పడిందని నిత్యం పరిశోధన దృక్పథంతో విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ , కట్టంగూర్ పాఠశాల నుండి హై స్కూల్ విద్యార్థులు పాల్గొనడం ఒక ప్రత్యేకత. పాఠశాల విద్యార్థులకు విశ్వవిద్యాలయాల్లో జరిగే ప్రయోగాలు సైన్స్ పరికరాలు పరిచయం చేసే ఉద్దేశంతో ప్రారంభించిన కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ఎంజీయును సందర్శించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వసంత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, సైన్స్ డీన్ ఆచార్య ఆర్ఎస్ అన్నపూర్ణ, సైన్స్ విభాగాల అధిపతులు అధ్యా పకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన రిజిస్ట్రార్కు శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 28



మహాత్మా గాంధీ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రర్ గా నియమితులైన ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి ని శనివారం ఆయన కార్యాలయంలో విశ్వ విద్యాలయం విద్యార్థి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన యూనివర్సిటీ బీఆర్ఎస్వీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు వాడపల్లి నవీన్ మరియు ఇతర విద్యార్థి నాయకులు రిజిస్ట్రార్ తో మాట్లాడుతూ, యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా హాస్టల్ సౌకర్యాలు, కాలేజీ వసతులు, అకడమిక్ మరియు పరిపాలనా అంశాలపై చర్చించారు. యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.విద్యార్థుల సంక్షేమం, మెరుగైన విద్యా వాతావరణం, మరియు సదుపాయాల అభివృద్ధి కోసం యూనివర్సిటీ పరిపాలనతో సమన్వయంగా పనిచేస్తామని బి ఆర్ ఎస్ వి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయకులు శివ, వంశీ, రాజేష్, అశోక్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్కు ముగ్గురు ఈదులూరు విద్యార్థినుల ఎంపిక

కట్టంగూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త,





కట్టంగూర్ మండలంలోని ఈదులూరు ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు ఎం.రక్షిత, ఏ.చైత్రిక, ఏ.హారిక నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పథకం (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికయ్యారు. ముగ్గురు విద్యార్థినులకు సంవత్స రానికి రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఉపకార వేతనం అందనుంది. వారి ప్రతిభ, కృషి పట్టుదల ఫలితంగా ఈ విజయాన్ని సాధించారని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బి.నర్సిరెడ్డి తెలిపారు. ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు విద్యార్థినులను అభినందించారు. భవిష్యత్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అభినందించిన వారిలో ప్రధానోపాధ్యాయులు బి నర్సిరెడ్డి తో పాటు ఉపాధ్యాయులు కె.బాలరాజు, యన్.వెంకటేశ్వర్లు, ఏ.రాజేందర్, పి.వెంకులు, యన్.రమేష్, పి.జగదీష్, పి.మాణిక్యం, పి.భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ కార్పొరేషన్ ఎం.డి కి జన్మదిన శుభాకాంక్షలు

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 28



తెలంగాణ బీసీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య బట్టు పుట్టినరోజు సందర్భంగా గట్టుపల్ ఇదం క్లైరస్, నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డా. టీజీ లింగం గౌడ్ శనివారంఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మల్లయ్య బట్టు గారి సేవలను కొనియాడుతూ, బీసీ వర్గాల అభ్యున్నతికి ఆయన చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గుండు అమరేష్, గండి సుజన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

డిండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త,



ప్రాథమిక పాఠశాల గుండ్లపల్లి లో విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా, అనధికారు లుగా ఒకరోజు పాఠశాలను పరిపాలించారు. ఈ సందర్భంగా శనివారం రోజున విద్యార్థులు భవిష్యత్తులో డాక్టర్లుగా, కలెక్టర్లుగా, సైంటిస్టులుగా, ఉపాధ్యాయులుగా అవుతామని విద్యార్థులు తమ ఇష్టాలను వివరించారు. పాఠశాల నుండి వివిధ సబ్జెక్టులను ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు ప్రథమ , ద్వితీయ, కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. విద్యార్థులు తమకు ఇచ్చిన సబ్జెక్టులను చాలా చక్కగా బోధించారని ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందం సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

కట్టంగూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త,



ఎంపీపీఎస్ చెరువుఅన్నారం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా కళ్యాణి, మండల విద్యాధికారిగా రిత్విక, జిల్లా విద్యాశాఖ అధికారిగా సంపత్, ఎడ్యుకేషన్ మినిస్టర్ గా శివాని, ప్రధానోపాధ్యాయులుగా రాజు వ్యవహరించారు. అదేవిధంగా ఉత్తమంగా ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. భీమయ్య, ఉపాధ్యాయులు పోశం సైదులు, శ్యామల రవికుమార్, పెండెం ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు.

**చిట్యాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** చిట్యాల పట్టణ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వృత్తి పరంగా ఐక్యతతో ముందుకు సాగాలని, టైలర్స్ హక్కులు మరియు సంక్షేమం కోసం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కాసుల సత్యనారాయణ, ఎద్దు వెంకటేశ్వర్లు, చోల్లేటి రవిందర్, కొత్తకొండ శంకర్, కొత్తకొండ నటరాజ్, సూరపల్లి సత్యనారాయణ, ఏరుకొండ బిక్షం, దనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# స్వయంపాలనతో నాయకత్వ లక్షణాలు పెంపు

చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్‌లో ఉత్సాహంగా స్వయం పరిపాల

విద్యార్థులే గురువులు, అధికారులు, పాలకులుగా విధులు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** బాల్యదశలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి స్వయంపాలన దినోత్సవం ఒక వేదికగా నిలుస్తోందని మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు పానుగోత్ సైదానాయక్ పేర్కొన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులే అధికారులు, రాజకీయ నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా వేషధారణలు వేసుకుని తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఒక్కరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలిగా కొండ అలేఖ్య వ్యవహరించగా, గవర్నర్‌గా దీపక్ రెడ్డి, ముఖ్యమంత్రిగా నితీష్, డిప్యూటీ సీఎంగా లోహిత్, హోం మంత్రిగా శివసాయి, విద్యాశాఖ మంత్రిగా శ్రీవిద్య, ఫైనాన్స్ మినిస్టర్‌గా వైష్ణవి, మంత్రులుగా సాయిచరణ్, మహేందర్, రామ్ చరణ్, ఎంపీగా తేజస్విని, ఎమ్మెల్సీ గా రామ్ చరణ్, కలెక్టర్‌గా మిన్ను, ఆర్డీఓగా మిష, ఎమ్మెల్యేలుగా నిహారిక, రేణుక, రేణుక చారి, జెడ్పీటీసీగా మహేష్, ఎంపీటీసీగా ప్రణవి, సర్పంచ్‌గా స్ఫూర్తి, గన్‌మెన్‌లుగా అనిల్ కుమార్, నాగరాజు, జగదీష్ తమ బాధ్యతలను నిర్వర్తించారు. ఉపాధ్యాయులుగా ప్రత్యూష, మహాలక్ష్మి, నర్మద, వర్షిత, నందిని, అలేఖ్య, క్రితిక్ష, విన్ని, శివ, రేణుక, శివానంద్ తరగతులను నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులుగా త్రినేత్ర, ఠాగూర్ కళ్యాణ్, అనిల్ కుమార్ వ్యవహరించారు. ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయులను అనుకరిస్తూ పాఠాలు బోధించిన విద్యార్థుల తీరు అందరినీ ఆకట్టుకుంది. వివిధ హోదాల్లో విద్యార్థులు విధులు నిర్వహించడం చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. రాజకీయ నాయకులుగా వ్యవహరించిన విద్యార్థులు కాన్వాయ్‌తో పాఠశాలకు చేరుకోగా విద్యార్థులు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఇలాంటి



కార్యక్రమాలు పిల్లల్లో మనోవికాసానికి, నాయకత్వ లక్షణాల పెంపొందింపుకు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా ఉండాలని, ఉపాధ్యాయులు చేసే కృషిని గుర్తించి తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున శ్రద్ధగా చదవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలన్నారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులతో ప్రతిరోజూ ఎదుర్కొనే అనుభవాలను ఈ స్వయం పాలన దినోత్సవం సందర్భంగా గ్రహించి ఉంటారని, అదే విధంగా తమ ప్రవర్తనను మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించిన కొండ అలేఖ్య మాట్లాడుతూ హెడ్మాస్టర్ బాధ్యతలు ఎంత కష్టమైనవో ఈరోజు ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, ఇకపై ఉపాధ్యాయులు చెప్పే ప్రతి మాటను శ్రద్ధగా వినాలని తోటి విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంత జటిలమైందో ఒకరోజు అనుభవంలో నేర్చుకున్నామని చెప్పారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, నయీముద్దీన్, అసరాపల్లి, మాధవి, సాయిబాబా, చంద్రశేఖర్, రేవతి, విద్యా వాలంటీర్లు శ్రీలత, నవ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 28



పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో కరికులం స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నార్కెట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, శాస్త్ర విజ్ఞానం సమాజ అభివృద్ధికి ఎంత ముఖ్యమో వివరించారు. యువత శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు రావాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించినందుకు గాను పాఠశాల నిర్వాహకులు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో జరిగిన సీఎం కప్ బాలికల వాలీబాల్ విభాగంతో ద్వితీయ స్థానం

కట్టంగూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ నిర్వహణలో భాగంగా బాలికల విభాగం అండర్ 18 నల్లగొండ జిల్లా జట్టు దితీయ స్థానంలో నిలిచి రాష్ట్రప్రభుత్వం అందించే 75 వేల రూపాయల నగదు అవార్డు పొందనుంది. ఈ జట్టులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈదులూరుకు చెందిన నలుగురు బాలికలు పాల్గొన్నారు . దితీయ స్థానంలో నిలిచిన బాలికల జట్టును పిడి మాణిక్యంని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నర్రిరెడ్డి, ఉపాధ్యాయులు కె.బాలరాజు, యన్.వెంకటేశ్వర్లు, ఏ.రాజేందర్, పి.వెంకులు, యన్.రమేష్, పి.జగదీష్, పి.మాణిక్యం, పి.భూలక్ష్మి, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ గ్రామ పెద్దలు తల్లిదండ్రులు అభినందించారు.



# యువకుడి ఆకస్మిక మృతి

సర్పంచ్ నివాళులు, కుటుంబానికి సానుభూతి

**నార్కెట్‌పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 28**



నార్కెట్‌పల్లి పట్టణానికి చెందిన కానుకుర్తి రామ్మూర్తి కుమారుడు సాయి కిరణ్ శనివారం ప్రమాదవశాత్తు మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. మృతుడి పార్థివ దేహానికి నార్కెట్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, సాయి కిరణ్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ తో సాఫ్ట్వేర్ ఉద్యోగి ప్రాణాలను కాపాడిన గోపాలమిత్ర చెరుకు శ్రీనివాస్



**కట్టంగూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త,** సి పి ఆర్ ద్వారా ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి ప్రాణాలను గోపాల మిత్ర కాపాడిన సంఘటన కట్టంగూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం నేషనల్ హైవే 65 కట్టంగూర్ మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ హైదరాబాద్ నుంచి సూర్యాపేట కు స్కూటీ పై వెళ్తున్న ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి సుజనా రెడ్డి సిమెంట్ లారికి వేనుక వైపు గుద్ది కింద పడిపోయి ప్రాణాపాయంలో ఉన్నారు. దీంతో విషయం తెలుసుకున్న కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన గోపాల మిత్ర, సంఘ సేవకులు చెరుకు శ్రీనివాస్ అక్కడకు చేరుకుని సుజనారెడ్డి కి సిపిఆర్ చేశాడు. అనంతరం 108 కు ఫోన్ చేసి పిలిపించి హాస్పిటల్ కు పంపించారు. ఈ సందర్భంగా సకాలంలో చేరుకొని ప్రాణాలను కాపాడిన శ్రీనివాస్ ను పలువురు అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం



**హాలియా, ప్రభాత వార్త, ఫిబ్రవరి 28:**
నిరుపేదల కోసం జానా కుటుంబం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీలోని అనుమలలో నిత్య వెల్ఫేర్ సొసైటీ, ఎంపీ రఘువీర్ కుమార్తె కుందూరు ఈశాన్వి రెడ్డి చదువుతున్న ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాన కుటుంబం పుట్టిన గడ్డమీద మమకారంతో పేదలకు ఉచిత మెరుగైన వైద్య శిబిరం ఏర్పాటు చేశారని ఈ శిబిరంలో 750 మంది ప్రజలు పాల్గొని షుగర్, బీపి, డెంటల్, కంటి సమస్యలు, స్త్రీల సమస్యలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, నిత్య వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజర్ రాజు, ఆనంద్, నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, సిఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్, వెంపటి శ్రీనివాస్, కలసాని చంద్రశేఖర్, పిల్లి ఆంజనేయులు, ప్రసాద్ నాయక్, ఎడవల్లి రంజిత్, నకిరేకంటి సైదులు, చిట్టిపోలు కరుణాసాగర్, యేసు రాజు, మజార్, పొదిలి కృష్ణ, కందుల మదన్ రెడ్డి, నిమ్మల లక్ష్మారెడ్డి, బాబు దిన్, కున్ రెడ్డి కృష్ణారెడ్డి, సైదులు, రమణయ్య, అన్వర్, నగేష్, మధుసూదన్, ఇండస్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:**
అనుముల మండలం రామడుగు పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు పాత్రలను చక్కగా ప్రదర్శించారు. సందర్భంగా విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనురాధ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు ప్రసాదు, సంతోష్, శ్రీనివాస్, జీవిత, పంచాయతీ సెక్రెటరీ గిరి, పాఠశాల సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు భారీగా నిధులు కేటాయించినందుకు ప్రధానికి పాలాభిషేకం

**ఆత్మకూర్ యం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.** .



కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు భారీగా నిధులు కేటాయించినందుకు ప్రధానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి కార్యకర్తలు.

. ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు భారీగా నిధులు కేటాయించినందుకు చిత్రపటానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మండల ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి గౌడ్ కిసాన్ మహోత్స జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ మండల కేంద్రం ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ బీజేవైఎం మండల ప్రెసిడెంట్ పైల్ల ప్రశాంత్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేడిసాగర్ బూతు అధ్యక్షుడు వెంకన్న గౌడ్ పరకాల రాంబాబు గౌడ్ వీరస్వామి గౌడ్ కోరే లక్ష్మణ్ బబ్బులు లింగం గాడు స్వామి బంగారు సాయి ఎలిమినేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ పాఠశాలలో అట్టహాసంగా 'ప్రతిభా పురస్కార దినోత్సవ' వేడుకలు

**నాగార్జునసాగర్, ప్రభాతవా ఫిబ్రవరి 28:**
స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రాంగణంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ప్రతిభా పురస్కార దినోత్సవ' వేడుకలను అత్యంత అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను మరియు అంతర్లీన నైపుణ్యాలను వెలికితీసి, వారు భావి జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలనే గొప్ప ఆశయంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది:ఈ సందర్భంగా విద్యార్థులు తమ అద్భుత ప్రతిభాపాటవాలను తల్లిదండ్రులు, విద్యావేత్తలు, మేధావులు మరియు అతిథుల ముందు ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు. పాఠ్య మరియు సహపాఠ్యాంశాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అతిథులు మనస్ఫూర్తిగా ప్రశంసిస్తూ, వారిని ఆశీర్వదించి



బహుమతులను ప్రదానం చేశారు.:ఈ వేడుకలో నందికొండ మున్సిపల్ చైర్మన్ మానసా సుమన్, నల్లగొండ సెయింట్ ఆల్ఫన్సస్ ప్రిన్సిపల్ ఫాదర్ ఉదయ్ కుమార్, నందికొండ మున్సిపల్ కౌన్సిలర్లు బిన్ని, నాగరాజు, బాబురావు, వినీష్ రాజేష్, జానకీ, మండల విద్యాధికారి (లీనివీ) శ్రీనివాస్, సి.ఐ (ది.।) శ్రీను నాయక్ గారు, సమతాప్రసాద్ ,పాల్గొన్నారు.వీరితో పాటు పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లలిత, సిస్టర్ మతీన, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

## కేటీఆర్ ను కలిసిన సుధాకర్ గౌడ్

**బీబీనగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**




బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును శనివారం మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో పార్టీ బలోపేతంపై కేటీఆర్ సుధాకర్ గౌడ్ తో చర్చించినట్లు తెలిపారు. రానున్న మండల పరిషత్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని చెప్పారని తెలిపారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి



**పోచంపల్లి,ఫిబ్రవరి28,ప్రభాత వార్త:**
విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు, శనివారం మున్సిపల్ కేంద్రంలో వసతి గృహాలను కలెక్టర్ ఆకస్మికంగా తనకి చేయడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ... వసతి గృహాలలో విద్యార్థులకు నివాస సదుపాయం,భోజన వసతి, పారిశుద్ధం, భద్రత, మరియు విద్యా వాతావరణం కలిగి ఉండాలని గదుల పరిశుభ్రత, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు ఎలాంటి లోటు కలగకుండా నాణ్యమైన ఆహారంతో పాటు విద్యను అందించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఆర్ ఐ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా విధానంపై ప్రత్యేక చొరవ చూపాలి



**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**
దశాబ్ద కాలంగా ఏది శాస్త్రీయమో, ఏది మూఢ నమ్మకమో తెలియక ప్రజలు అయోమయంలో బతుకుతున్నారని, పాలకులు అశాస్త్రీయ భావజాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం( రామన్ ఎఫెక్ట్) సందర్భంగా భువనగిరి పట్టణంలోని నవ భారత్ డిగ్రీ కళాశాలలో జరిగిన సైన్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హేతుబద్ధ, తార్కిక విద్యా విధానంతోనే విద్యార్థుల్లో శాస్త్రీయ భావజాలం పెరుగుతుందన్నారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 51 ఏ హెచ్ తో పాటు 15 ఏ కూడా శాస్త్రీయ, మానవీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే సైన్స్ పాఠాలు బోధించడంతోపాటు ప్రయోగాలు చేయించడానికి ఉపాధ్యాయులు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల కోసం ఒక వైపు ప్రయత్నం చేస్తూనే మరోవైపు మన బాధ్యతలను విస్మరించరాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శులు కందుకూరి సుదర్శన్, జె. కొండల్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్, జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్,నవ భారత్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫూల్ చంద్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వివక్షత లేకుండా నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

**గుండాల, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**
గుండాల మండలంలోని పలు గ్రామాల సర్పంచ్లు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఈజీఎస్ (ఉపాధి హామీ పథకం) నిధుల కేటాయింపులో వివక్షత లేకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. కూలీల పని దినాల ఆధారంగా సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు.మండలంలోని కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద కార్మికులు అధిక సంఖ్యలో పని దినాలు నమోదు చేసినప్పటికీ, ఆ గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించలేదని ఆరోపించారు. అయితే కొన్ని గ్రామాలకు మాత్రం ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నారని వారు పేర్కొన్నారు.ఈ పరిస్థితి గ్రామాల అభివృద్ధిని కుంటుపడుతుందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందకుండా పోతున్నాయని సర్పంచ్లు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మట్టి రోడ్లు ఉండటంతో వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడే విధంగా సీసీ రోడ్లకు నిధులు కేటాయించాలని వారు కోరారు.వివక్షత లేకుండా అన్ని గ్రామాలకు సమానంగా నిధులు మంజూరు చేసి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను సర్పంచ్లు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్లు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లు, గడ్డమీది మహోదయ, కునగళ్ళలిల్లీ గణేష్ ,చిప్పలపల్లి యాదమ్మ నరసింహా, జక్కుల రాణమ్మ యాదయ్య ,ఆలకుంట్ల సుధాకర్, కుర్మిల కవిత శ్రీనివాస్ ,రణమల్ల అనిత ,ఆలకుంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి చెకింగ్ పేరిట వాహనదారుడిపై దాడి

**డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో 0 వచ్చినా విడిచిపెట్టకుండా దౌర్జన్యం**
**కానిస్టేబుళ్ల దాడితో తల్లి స్పృహ తప్పి కుప్పకూలిన సంఘటన**
**వెలుగులోకి రావడంతో కానిస్టేబుళ్లకు ఛార్జ్ మెమో, బదిలీ**

**ఆత్మకూరు (ఎం,) ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పరిధిలో అర్ధరాత్రి వాహన తనిఖీ పేరుతో కానిస్టేబుళ్లు ఒక వాహనదారుడిపై విచక్షణ రహితంగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో బాధితుడి తల్లి తీవ్ర ఆవేదనతో స్పృహ తప్పి పడిపోయినట్లు సమాచారం. మహబూబాబాద్ జిల్లా వీఎస్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన ధర్మారం శ్రీశైలం (26) ఫిబ్రవరి 26వ తేదీ రాత్రి సుమారు 11.30 నుంచి 12 గంటల మధ్య తన కారులో హైదరాబాద్‌కు వెళ్తుండగా, ఆత్మకూరు ఎం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీ కోసం ఆపినట్లు బాధితుడు తెలిపాడు. డ్రంక్ డ్రైవ్ టెస్ట్‌లో 0 వచ్చినా వేధింపులు...పోలీసులు శ్రీశైలానికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా, బ్రీత్ ఎనలైజర్‌లో 0 రీడింగ్ వచ్చిందని, తాను మద్యం సేవించలేదని నిర్ధారణ అయినప్పటికీ, అక్కడే ఉన్న మరో కానిస్టేబుల్ వాహన నంబర్‌పై ఈచలాన్ చెక్ చేసి రూ.2,600 పెండింగ్ ఉందని వెంటనే చెల్లించాలని ఒత్తిడి చేసినట్లు బాధితుడు పేర్కొన్నాడు. తాను గ్రామంలో జరిగిన మరణ వార్తకు వెళ్లి వస్తున్నానని, ఉదయం చెల్లిస్తానని చెప్పినా వినకుండా కానిస్టేబుళ్లు దుర్భాషలాడుతూ తనపై దాడి చేశారని ఆరోపించాడు. ఈ క్రమంలో తన వృషణాలపై తన్నారని, తనపై జరుగుతున్న దాడిని చూసి కారులో ఉన్న తన తల్లి దిగివచ్చి వేడుకున్నప్పటికీ, పోలీసులు పట్టించుకోలేదని తెలిపాడు. తన కుమారుడిపై జరుగుతున్న దాడిని చూసి తీవ్ర షాక్‌కు గురైన తల్లి అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోయిందని బాధితుడు వెల్లడించాడు. అనంతరం స్థానికుల సహాయంతో ఆమెను సమీపంలోని వైద్యశాలకు తరలించినట్లు తెలిసింది.

**సంబంధిత కానిస్టేబుళ్లపై చర్యలు.**

. ఈ ఘటనలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్‌తో పాటు కానిస్టేబుళ్లు లింగనాయక్, సైదా, డ్రైవర్ పాల్గొన్నట్లు సమాచారం. విషయం ఆత్మకూరు ఎం సీఐ హనుమంతు దృష్టికి వెళ్లడంతో సంబంధిత పోలీసు సిబ్బందికి ఛార్జ్ మెమో జారీ చేసి, వారిని బదిలీ చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. తనపై దాడి చేసిన పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితుడు ధర్మారం శ్రీశైలం విజ్ఞప్తి చేశాడు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బస్సును ఢీకొన్న బైక్ యువకుడికి తీవ్ర గాయాలు

**ఆత్మకూర్(ఎం ), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలానికి చెందిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఘటన ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన వీరబోయిన రామకృష్ణ (38), ముదిరాజ్, తన రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోశానికుంట గ్రామ శివారులో సుమారు సాయంత్రం 7.00 గంటల సమయంలో ఎదురుగా వచ్చిన తొర్రూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో రామకృష్ణకు తల, ఛాతి, కాళ్లకు తీవ్ర రక్తస్రావంతో గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న ఆత్మకూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది.

## సీపీఐ జెండాను ఎగరేసిన యోధుడు కురుమిద్ద లింగయ్యఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

: సంస్థాన్ నారాయణపురం మండలం లోని కోతులాపురం గ్రామంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు అమరజీవి కురుమిద్ద లింగయ్య 3 వర్ధంతి సభ పోరాట స్ఫూర్తి ని తలపించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లింగయ్య లాంటి నాయకులు చాలా అరుదుగా పుడతారని, ఆయన జీవితం మొత్తం పేదలు కార్మికులు రైతుల కోసం అంకితం చేశారని అన్యాయానికి ఎదురు నిలబడి చివరి శ్వాస వరకు పోరాడిన యోధుడు లింగయ్య అని అన్నారు. ప్రజా సమస్యలపై రాజీ పడని నాయకత్వమే లింగయ్య ప్రత్యేకత అని పేర్కొన్నారు. సిపిఐ సిద్ధాంతాల కోసం అనేక కష్టాలు భరించి కట్టుబడి ఉద్యమాల్లో ముందుండి పోరాటం నడిపిన నాయకుడని అన్నారు. నేటి రాజకీయాల్లో విలువలు క్షీ ణిస్తున్న వేళ లింగయ్య చూపిన మార్గం అందరికీ ఆదర్శమని లింగయ్య ఆశయాలను కొనసాగించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, కె శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు పొట్ట శంకరయ్య, సురవి నరసింహ, స్థానిక సర్పంచ్ కురుమిద్దె వినోద, మాజీ సర్పంచ్ పొట్ట సత్యం, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాయపర్తి గురుకులంలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 28**

ఆకట్టుకున్న విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనల వ్యాసరచన, వకృత్వపోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం. రాయపర్తి: జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో సైన్స్ దినోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసేచనలను, ప్రయోగాత్మకంగా రూపకల్పన చేస్తూ నూతన ఆవిష్కరణలకు బాటలు వేసేలా ప్రయత్నాలు కొనసాగాలని సూచించారు. గొప్ప శాస్త్రవేత్తల జీవిత చరిత్రల పుస్తకాలను చదవాలని, వారి ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో కొత్త ఆవిష్కరణను శ్రీకారం చుట్టేలా బోధన అభ్యాసన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు సరికొత్త ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది. అందులో ముఖ్యంగా డ్రోన్, సోలార్ పవర్ స్ట్రీట్ లైట్, జ్ఞానేంద్రియాల నమూనా మరియు సోలార్ సిస్టం, నమూనా డిఎన్ఏ, టెలిస్కోప్ ప్రదర్శన, సైన్స్ మ్యాగజైన్స్, వివిధ శాస్త్రవేత్తల జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శించడం జరిగింది. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లో స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**కాజిపేట్ ఫిబ్రవరి28(ప్రభాత వార్త)**

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లో స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే డిమాండ్, కాజీపేట రైల్వే స్టేషన్ ను రైల్వే డివిజన్ చేయాలని, రైల్వేలో వ్యాపార అవకాశాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని, కోచ్ ఫ్యాక్టరీ కోసం భూములు ఇచ్చిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలనే డిమాండ్ తో కాజీపేట చౌరస్తా వద్ద నిర్వహించిన కొలువుల కోసం కొట్లాట. ధర్నా కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.ఎల్.పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి, తన్నీరు.హరీష్ రావు తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు వెల్లువ

**..నడికుడ, ఫిబ్రవరి 28(ప్రభత వార్త ):**

కౌకొండ గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులుప్రజాప్రతినిధులు సర్పంచ్ దంపతులకు ఘనంగా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ దంపతుల దాంపత్య జీవితం కలకాలం సుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో సాగాలని గ్రామస్తులు కోరుకుంటూపూలబొకేలు అందించి అభినందనలు తెలిపారు. ఈ వేడుకలు గ్రామస్తులువార్డు సభ్యులు మండల నాయకులు సర్పంచ్ నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. "మీ దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో సాగిపోవాలని గ్రామస్తులకుశ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో పాటు మండల పరిధిలోని నాగంపేట, దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ టాలెంట్ టెస్ట్, వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన బొమ్మల ముగ్గులు, డ్రాయింగ్ పోటీలు, క్విజ్ నిర్వహించడం జరిగింది. పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రయోగాలు నిర్వహించారు. నిర్వహించడం జరిగింది. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థిని విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా సైన్స్ వేడుకల్లో పాల్గొన్నారు. సైన్స్ రంగంలో సర్ చంద్రశేఖర వెంకట రామన్ పాత్రను ఈ సందర్భంగా కొనియాడారు. నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ్మ, ప్రధానోపాధ్యాయులు మారుపాక బాల ఎల్లయ్య, చింతపల్లి వెంకటేశ్వరరావు లతోపాటు వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలో తొలగిన నీటి సమస్య

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని స్మశానవాటిక పరిధిలోఉన్న బోరువెల్‌కు నూతన మోటార్‌ను బిగించి శనివారం సర్పంచ్ రాజు సమస్యకు పరిష్కారం చూపారు. గత కొంతకాలంగా నీటి సమస్య కారణంగా అంత్యక్రియలకు వచ్చే ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు రాకం సుమన్, అంతటి శ్రీకాంత్, చేరాల వంశీ, కూనబోయిన రఘు, కారోబార్ నర్సయ్య, చాతర్ల బాబు, కృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు 60 వేల కోట్లు కేటాయించాలి

**ముస్తాబాద్ ప్రభాత వార్త.**

..ముస్తాబాద్ మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ఆధ్వర్యములో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 60 వేల కోట్లు కేటాయించాలనీ, బీసీ సబ్ ప్లాన్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట సభను నిర్వహించి పార్టీ అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్, 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఇప్పటివరకు అమలు చేయలేదు. ఈ కార్యక్రమములో బీసీ నాయకులు జలా భిక్షపతి, పుల్లూరి రవి, బద్ద వెంకటి, మోతే నర్సింలు, బద్ద నాంపల్లి, నీరటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

